SAMAYAM

epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక   తెలుగు దినపత్రిక

epaper.samayamdaily.net APTEL/2006/18267

సమయం

మన గొంతుకే.. మన పత్రిక   తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న సమయం న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను.

ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.

జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను. సీనియర్లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం ఉంటుంది.

ఫోన్ నెం : 99483 13985/ 89789 60131

సంపుటి : 18   సంచిక : 315   ఎడిటర్ : విక్రం కుమార్   శుక్రవారం 25, జులై 2025   ప్రచురణ : హైదరాబాద్   పేజీలు: 8   వెల: రూ.5

## క్రికెట్ తరహాలో భారత్-బ్రిటన్ మధ్య
# దీర్ఘకాల భాగస్వామ్యం: ప్రధాని

### బ్రిటన్ లో పర్యటిస్తున్న భారత ప్రధాని మోదీ



- చారిత్రక ఒప్పందంపై సంతకాలు
- భారత్-బ్రిటన్ భాగస్వామ్యంలో కొత్త అధ్యాయం మొదలైందన్న మోదీ

**జులై 24, సమయం న్యూస్** : టన్ తో కీలక వాణిజ్య ఒప్పందం అనంతరం ప్రధాని నరేంద్ర మోదీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుతం ఆయన బ్రిటన్ పర్యటనలో ఉన్నారు. బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ తో కలిసి మీడియాతో మాట్లాడారు. క్రికెట్ అనేది కేవలం ఒక ఆట మాత్రమే కాదని, అది ఒక ప్యాషన్ అని అభివర్ణించారు. క్రికెట్ తరహాలో భారత్‌బ్రిటన్ దేశాల మధ్య దీర్ఘకాల భాగస్వామ్యం కోరుకుంటున్నామని తెలిపారు. "ఈ ఒప్పందంతో భారత్‌బ్రిటన్ భాగస్వామ్యంలో కొత్త అధ్యాయం మొదలైంది. ఇరుదేశాలు విజన్2035 లక్ష్యంగా ముందుకు సాగుతున్నాయి. రక్షణ, భద్రత, కృత్రిమ మేధ (ఏఐ), విద్య, సైబర్ సెక్యూరిటీ, ఇతర రంగాల్లో కలిసి ముందుకు సాగాలని నిర్ణయించాం. 6 బ్రిటన్ వర్సిటీలు భారత్ లో క్యాంపస్ లు ఏర్పాటు చేస్తున్నాయి" అని వివరించారు. ఇక, పహల్గామ్ ఉగ్రదాడిని ఖండించిన బ్రిటన్ ప్రధానికి ధన్యవాదాలు

తరువాయి 2లో

## రాష్ట్రవ్యాప్తంగా
# భారీ వర్షాలు..

### అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు

- ఢిల్లీ నుంచే కలెక్టర్లతో సీఎం రేవంత్ సమీక్ష
- కొల్హాపూర్ పర్యటనలో సీఎం రేవంత్ ఉద్ఘాటన



2లో



2లో

## దేశంలోనే అత్యుత్తమంగా మంగళగిరి జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కు!: నారా లోకేశ్

- మంగళగిరిలో టాప్-20 జ్యుయలరీ సంస్థల యూనిట్లు స్థాపించేలా చర్యలు
- ప్రతిఏటా 4 వేల మందికి శిక్షణ ఇచ్చేలా కార్యాచరణ
- అధికారులతో రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సమీక్ష

## పాకిస్థాన్ కవ్వింపు చర్యలు..
# 6 డ్రోన్లను కూల్చివేసిన భారత్

- సరిహద్దుగుండా ఆయుధాలు, మత్తు పదార్థాలు దేశంలోకి పంపించేందుకు పాక్ కుట్ర
- బుధవారం రాత్రి 5 డ్రోన్లను కూల్చివేసిన భారత్
- గురువారం తెల్లవారుజామున మరో డ్రోన్ కూల్చివేత

**జులై 24, సమయం న్యూస్** :పాకిస్థాన్ కవ్వింపు చర్యలకు పాల్పడుతూనే ఉంది. తాజాగా పంజాబ్‌లోని అమృత్‌సర్ సమీపంలో భారత్‌పాకిస్థాన్ సరిహద్దు గుండా ఆయుధాలు, మత్తు పదార్థాలను మన దేశంలోకి పంపించేందుకు కుట్ర పన్నింది. ఈ క్రమంలో పాకి స్థాన్ పంపించిన ఆరు డ్రోన్లను బీఎస్ఎఫ్ కూల్చివేసింది. ఈ ఘటనలో మూడు తుపాకులు, మ్యాగజీన్లతో పాటు ఒక కి

తరువాయి 2లో





# పారిశ్రామికాభివృద్ధికి అపార అవకాశాలు

- పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు

**జులై 24, సమయం న్యూస్, మాదాపూర్ :** పారిశ్రామికాభివృద్ధికి తెలంగాణలో అపార అవకాశాలు ఉన్నాయని, ఈ రంగంలో భారీగా పెట్టుబడులు పెట్టాలని యూఏఈ పారిశ్రామికవేత్తలను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కోరారు. గురువారం మాదాపూర్ హెచ్ఐసీసీలో యూఏఈ, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా 'ఇన్వెస్టోపియా గ్లోబల్' పేరిట నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో మంత్రి మాట్లాడుతూ...''తెలంగాణ

తరువాయి 2లో

## క్వాంటం వ్యాలీలో...
# క్యూపిఐఏఐ భాగస్వామ్యం

- అధునాతన 8 క్యూబిట్ క్వాంటం కంప్యూటర్ ఏర్పాటు
- చంద్రబాబుతో సంస్థ వ్యవస్థాపకుడు నాగేంద్ర నాగరాజన్ సమావేశం
- అమరావతిలో ఎక్సలెన్స్ సెంటర్ ఏర్పాటుకు చంద్రబాబు సూచన
- 26 నుంచి సింగపూర్ పర్యటనకు చంద్రబాబు
- పెట్టుబడులే లక్ష్యంగా సీఎం పర్యటన



**జులై 24, సమయం న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమరావతి క్వాంటం వ్యాలీలో క్యూపిఐఏఐ భాగస్వామ్యం కానుంది. నేషనల్ క్వాంటం మిషన్‌లో భాగంగా దేశంలోనే తొలిసారిగా అమరావతిలో ఏర్పాటు చేస్తున్న క్వాంటం వ్యాలీలో క్యూపీఐఏఐ కూడా భాగస్వామ్యం వహించనుంది. దీనిలో అధునాతన 8 క్యూబిట్ క్వాంటం కంప్యూటర్ ఏర్పాటుకు క్యూపిఐఏఐ సంస్థ ముందుకు వచ్చింది. ఈ క్రమంలో అమరావతిలో సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయాలని సిఎం

తరువాయి 2లో

# అన్నయ్య.. హ్యాపీ బర్త్‌డే

- నేడు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టినరోజు
- సోషల్ మీడియా వేదికగా వెల్లువెత్తుతున్న జన్మదిన శుభాకాంక్షలు
- ఎక్స్ వేదికగా అన్నయ్యకు బర్త్‌డే విషెస్ తెలిపిన కవిత



**జులై 24, సమయం న్యూస్** : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పుట్టినరోజు. ఈ సందర్భంగా ఆయనకు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, పార్టీ కార్యకర్తలు, సన్నిహితుల నుంచి సోషల్ మీడియా వేదికగా జన్మదిన శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా కేటీఆర్ సోదరి, ఎమ్మెల్సీ కవిత కూడా ఆయనకు 'ఎక్స్' (ట్విట్టర్) ద్వారా బర్త్‌డే విషెస్ తెలియజేశారు. "అన్నయ్య.. మెనీ హ్యాపీ రిటర్న్స్ ఆఫ్ ది డే!" అని ట్వీట్ చేస్తూ కేటీఆర్‌ను ట్యాగ్ చేశారు. కాగా, ఇటీవల బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు లేఖ నేపథ్యంలో కేటీఆర్, కవిత మధ్య కాస్త గ్యాప్ వచ్చిందని రాజకీయ వర్గాల్లో చర్చ జరిగిన విషయం తెలిసిందే.

# రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు

న్యూఢిల్లీ, జూలై 24 : రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఢిల్లీలో ఉన్న ముఖ్య మంత్రి సీఎంవో అధికారులతో మాట్లాడారు. తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికార యంత్రాంగాన్ని సీఎం రేవంత్‌రెడ్డి అప్రమత్తం చేశారు. దిల్లీ నుంచే సీఎంవో అధికారులతో మాట్లాడారు. అన్ని జిల్లా కలెక్టర్లు, వివిధ విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసేలా దిశానిర్దేశం చేయాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టాలి. నీటి ఉద్ధృతి ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలి. ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఎలాంటి పరిస్థితులు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి. ప్రజలకు సాయం చేసేందుకు అధికారులు జిల్లాల్లోనే అందుబాటులో ఉండాలని సీఎం రేవంత్ ఆదేశించారు. భారీ వర్షాలు కురిసిన ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని, లోతట్టు ప్రాంతాల్లో తగిన సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నందున చెర్వులు, కుంటలు నిండి వరద నీటి ఉధృతి ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. భారీ వర్ష సూచన ఉన్న జిల్లాల్లో కలెక్టర్లు అన్ని విభాగాలతో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సీఎం ఆదేశించారు. ఎక్కడ కూడా ఆస్తి, ప్రాణ నష్టం లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.వర్షాలు, వరదలతో ఎటువంటి పరిస్థితి వచ్చినా ఎదుర్కొ నేందుకు, ఎలాంటి సహాయమైనా అందించేందుకు అధికారులు జిల్లాల్లోనే అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లతో మాట్లాడి ఎప్పుడికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సూచించారు.

# క్వాంటం వాలీలో... క్యూపిఐఎఐ భాగస్వామ్యం

(మొదటిపేజీ తరువాయి)

నాయుడు తెలిపారు. విద్యార్థుల పరిశోధనలకు ఉపయోగపడేలా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సిఎం అధికారులకు సూచించారు. సిఎం చంద్రబాబుతో క్యూపిఐఎఐ సంస్థ వ్యవస్థాపకుడు నాగేంద్ర నాగరాజన్ సమావేశం అయ్యారు. అమరావతిలో ఏర్పాటు చేస్తున్న క్వాంటం వ్యాలీ క్యూపిఐఎఐ సంస్థ భాగస్వామ్యం అయ్యారు. విద్యార్థుల పరిశోధనలకు ఉపయోగపడేలా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, అమరావతిలో సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయాలని అధికారులకు సిఎం ఆదేశాలిచ్చారు. అధునాతన 8 క్యూబినేట్ క్వాంటం కంప్యూటర్ ఏర్పాటుకు క్యూపిఐఎఐ సంస్థ ముందుకొచ్చిందని చంద్రబాబు తెలియజేశారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ సంస్థ వ్యవస్థాపకులు నాగేంద్ర నాగరాజన్‌తో చర్చించారు. ప్రజల ప్రయోజనాల కోసం ఉపకరించే ఆవిష్కరణలు, అలాగే, విద్యార్థుల పరిశోధనలకు ఉపయోగపడేలా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సిఎం అన్నారు. దీనితో పాటు అమరావతిలో సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి క్యూపిఐఎఐను కోరారు. తద్వారా విద్యార్థులు, పరిశోధకులు, స్టార్టప్‌లు క్వాంటం అల్గారిథంలు, అప్లికేషన్‌లను రూపొందించుకునేందుకు అవకాశం ఏర్పడుతుందని ముఖ్యమంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వివిధ పంటల సాగులో కచ్చితత్వం, తెగుళ్లకు సంబంధించిన అంశాలను అంచనా వేసేందుకు క్వాంటం కంప్యూటింగ్ ఉపకరించాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. అదే సమయంలో వ్యవసాయ ఉత్పత్తి పెరిగేలా సూచనలు, సలహాలను సకాలంలో ఇవ్వటం ద్వారా రైతుల ఆదాయాలను మెరుగుపడేందుకు ఈ సాంకేతికత దోహద పడాలని సీఎం పేర్కొన్నారు. రాష్ట్రంలో నీటి వనరులను సమర్థంగా నిర్వహించేందుకు వీలుగా క్వాంటం టెక్నాలజీని వాడాలన్నారు. వ్యాధుల నిర్ధారణ, మెడికల్ లాజిస్టిక్స్ తదితర అంశాల్లోనూ క్వాంటం సిమ్యులేషన్‌ను సమర్థంగా వినియోగించవచ్చని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. యువతకు నైపుణ్యాలను కల్పించే అంశంలోనూ క్వాంటం టెక్నాలజీ సహకారాన్ని తీసుకునేలా ప్రభుత్వం యోచన చేస్తోంది. క్వాంటం లాంటి ఆధునిక సాంకేతికత ద్వారా సామాన్య ప్రజల సామాజిక, ఆర్థిక పరిస్థితుల్ని మెరుగు పర్చేలా ప్రభుత్వం కార్యాచరణ చేస్తోంది. విద్య, పరిశోధన, ఇన్నోవేషన్ రంగాల్లో డీప్ టెక్ ద్వారా సమాజానికి విస్తృత ప్రయోజనాలు కల్పించటమే లక్ష్యంగా క్యూపిఐఎఐ, నేషనల్ క్వాంటం మిషన్, అమరావతి క్వాంటం వ్యాలీ పనిచేస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

# క్రికెట్ తరహాలో భారత్-బ్రిటన్ మధ్య దీర్ఘకాల భాగస్వామ్యం: ప్రధాని మోదీ

(మొదటిపేజీ తరువాయి)

తెలుపుకుంటున్నానని వెల్లడించారు. "తీవ్రవాదం విషయంలో రెండు అభిప్రాయాలకు చోటు లేదు. ప్రజాస్వామ్య స్వేచ్ఛను దుర్వినియోగం చేసేవారి పట్ల కఠినంగా ఉంటాం. పలు దేశాల మధ్య తలెత్తుతున్న ఉద్రిక్తతల పట్ల ఆందోళన చెందుతున్నాం. ప్రపంచ దేశాల మధ్య శాంతి పెంపొందించే విషయంలో భారత్‌బ్రిటన్ కలిసి ముందుకు సాగుతాయి. ఇది విస్తరణ వాదానికి కాలం కాదు--- ఇది శాంతికి సమయం" అని మోదీ స్పష్టం చేశారు. అటు, అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటనపైనా ప్రధాని మోదీ స్పందించారు. "అహ్మదాబాద్ విమాన దుర్ఘటనలో బ్రిటన్ లోని ఎన్నారైలు కూడా ఉన్నారు. విమాన ప్రమాద మృతులకు మరోసారి సంతాపం తెలుపుతున్నాను. ఎన్నారైలు భారత సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతున్నారు. బ్రిటన్ ప్రధాని ఆతిథ్యానికి ధన్యవాదాలు--- భారత్ కు రావాలని ఆయనను ఆహ్వానిస్తున్నాను" అని పేర్కొన్నారు.

## దేశంలోనే అత్యుత్తమంగా
# మంగళగిరి జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కు!: నారా లోకేశ

దేశంలో అత్యుత్తమ మోడల్ తో మంగళగిరి జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కు నిర్మాణంచేపట్టాలని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. మంగళగిరి జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కు ఏర్పాటుపై అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... మంగళగిరిలో ఏర్పాటు చేయబోతున్న జెమ్స్ అండ్ జ్యుయలరీ పార్కుతో పాటు కేంద్ర ప్రభుత్వ సహకారంతో కామన్ ఫెసిలిటీ సెంటర్ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. ఇందులో ఆభరణాల తయారీలో ప్రపంచస్థాయి శిక్షణ అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. దేశంలో టాప్ 20 ఆభరణాల తయారీసంస్థలు మంగళగిరి పార్కులో తయారీ యూనిట్లు, రిటైల్ షాపులు స్థాపించేలా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. ఉడిపిలోని ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ జెమ్స్ అండ్ జ్యుయలరీ (ఐఐజీజే) పనితీరును అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. దీనిపై స్కిల్ డెవలప్ మెంట్ సీఈవో గణేశ్ కుమార్ స్పందిస్తూ త్వరలో ఏర్పాటుచేసే కామన్ ఫెసిలిటీ సెంటర్ మరియు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ద్వారా ప్రతిఏటా 4 వేలమందికి అధునాతన ఆభరణాల తయారీలో శిక్షణ ఇచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. పార్కులో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఈఓ), కామన్ ఫెసిలిటీ సెంటర్ (సీఎఫ్ సీ), ఇండస్ట్రియల్ జోన్, కమర్షియల్ అండ్ రిటైల్ జోన్, మ్యానుఫాక్చరింగ్ జోన్, రెసిడెన్షియల్ జోన్, ఇన్ ఫ్రా జోన్ అంతర్భాగాలు ఉంటాయని తెలిపారు. మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... మంగళగిరిలో యువతకు నైపుణ్యశిక్షణ అందించే మోడల్ కెరీర్ సెంటర్ (ఎంసీసీ) కూడా త్వరితగతిన ఏర్పాటు చెయ్యాలని అన్నారు. ఎంసీసీ ద్వారా కెరీర్ కోచింగ్, జాబ్ మ్యాచింగ్, స్కిల్ అప్ గ్రేడేషన్, ఎంప్లాయర్ ఎంగేజ్ మెంట్ చేపట్టాలని అన్నారు. మంగళగిరిలో ఇప్పటివరకు చేపట్టిన 3 జాబ్ ఫెయిర్లకు 1,170మంది యువకులు హాజరుకాగా, 453 మందికి ఉద్యోగాలు లభించాయని అధికారులు తెలిపారు. దీనిపై లోకేశ్ స్పందిస్తూ... ఇకపై ప్రతినెలా జాబ్ ఫెయిర్ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని, యువతకు నూరుశాతం ఉద్యోగాలు కల్పించే లక్ష్యంతో పనిచేయాలని ఆదేశించారు.

# పాకిస్థాన్ కవ్వింపు చర్యలు.. 6 డ్రోన్లను కూల్చివేసిన భారత్

(మొదటిపేజీ తరువాయి)

లో హెరాయిన్‌ను స్వాధీనం చేసుకుంది. ఈ మేరకు బీఎస్ఎఫ్ అధికారులు మీడియాకు వివరాలు వెల్లడించారు. బుధవారం రాత్రి అనుమానాస్పద వస్తువులు భారత్ భూభాగంలోకి వస్తున్నట్లు గుర్తించిన బీఎస్ఎఫ్ సిబ్బంది అప్రమత్తమైంది. అవి పాక్‌కు చెందిన డ్రోన్లుగా గుర్తించి వెంటనే ప్రతిస్పందించి వాటిని కూల్చివేసింది. మోథే సమీపంలో ఐదు డ్రోన్లను కూల్చిన బీఎస్ఎఫ్, మూడు తుపాకులు, మూడు మ్యాగజీన్‌లు, దాదాపు 1.07 కిలోల హెరాయిన్‌ను స్వాధీనం చేసుకుంది. గురువారం తెల్లవారుజామున అట్టారీ దాల్ గ్రామానికి సమీపంలో మరొక డ్రోన్‌ను కూల్చివేశారు. వీటితో పాటు దాల్ సమీపంలోని పంట పొలాల్లో తుపాకీ విడిభాగాలు, ఒక మ్యాగజీన్‌ను గుర్తించారు.

## పల్లా శ్రీనివాసరావు..
# భవనం కూల్చివేత ఘటన.. ఇద్దరు అధికారుల సస్పెన్షన్

విశాఖపట్నం: తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు భవనం కూల్చివేత ఘటనలో మున్సిపల్‌శాఖ చర్యలు చేపట్టింది. ఇద్దరు అధికారులను సస్పెండ్ చేయగా.. ముగ్గురికి షోకాజ్ నోటీసు జారీ చేసింది. వైకాపా ప్రభుత్వం హయాంలో 2021లో గాజువాకలో పల్లా శ్రీనివాసరావుకు చెందిన భవనాన్ని అధికారులు కూల్చివేశారు. అక్రమంగా కూల్చివేశారంటూ ఫిర్యాదు రావడంతో మున్సిపల్ శాఖ చర్యలు చేపట్టింది. ఆరో జోన్ అప్పటి టీపీఎస్ వరప్రసాద్, టీపీవో వినయ్ ప్రసాద్‌ను ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. చీఫ్ సిటీ ప్లానర్ విద్యుల్లత, సిటీ ప్లానర్ ప్రభాకర్, జోనల్ కమిషనర్ శ్రీధర్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేశారు.




# పారిశ్రామికాభివృద్ధికి అపార అవకాశాలు

(మొదటిపేజీ తరువాయి)

భౌగోళికంగా చిన్నదైనా, ఆశయాలు, ఆచరణలో మాత్రం చాలా పెద్దది. రాష్ట్రాన్ని 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలనే లక్ష్యం పెట్టుకున్నాం. డ్రైపోర్ట్‌లు, మల్టీమోడల్ లాజిస్టిక్స్ పార్కులు, పారిశ్రామిక కారిడార్ల విస్తరణకు ప్రణాళికలు రూపొందించాం. నెట్ జీరో పారిశ్రామిక పార్కులు, ఈవీ జోన్లు, ఆర్ఆర్ఆర్, మెట్రో ఫేజ్ 2 తదితరాలన్నీ పారిశ్రామికాభివృద్ధికి మరింత దోహదం చేయనున్నారు. ఫిన్‌టెక్, క్లైమేట్‌టెక్, స్మార్ట్ మొబిలిటీ ఆవిష్కరణలకు తెలంగాణ ప్రపంచ కేంద్రంగా మారబోతోంది. డేటా సెంటర్లు, జీసీసీలు, ఏఐ ల్యాబ్‌లు, ఏరోస్పేస్ క్లస్టర్లలో వేగవంతమైన వృద్ధి నమోదవుతోంది. గత 18 నెలల్లోనే తెలంగాణ రూ.3.2 లక్షల కోట్లకుపైగా పెట్టుబడులను ఆకర్షించింది. 202425 ఆర్థిక సంవత్సరంలో యూఏఈకి తెలంగాణ ఎగుమతులు 2.5 రెట్లు పెరిగాయి. ఫార్మా, ఏరోస్పేస్, డిజిటల్ సేవలు, ఫుడ్ ప్రాసెసింగ్ కీలక పాత్ర పోషించారు. ఇప్పటికే లులు గ్రూప్, డీపీ వరల్డ్, నాఫ్కో వంటి యూఏఐ కంపెనీలు ఇక్కడ పెట్టుబడులు పెట్టాయి'' అని వివరించారు. కార్యక్రమంలో యూఏఈ ఆర్థిక, పర్యాటక శాఖ మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మారి, ఆ దేశ ఉన్నతాధికారులు మహ్మద్ అల్వాహి, వాలిద్ హరేబ్ అల్ ఫలాహి, ఇన్వెస్టోపియా సీఈవో డా.జీన్ ఫారెస్, తెలంగాణ ఉన్నతాధికారులు సంజయ్ కుమార్, కె.శశాంక తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత్ నగర్ కాలనీలో డంపింగ్ యార్డ్ సమస్యకు త్వరిత పరిష్కారం

జులై 24, (సమయం న్యూస్) వనస్థలిపురం డివిజన్‌లోని ప్రశాంత్ నగర్ కాలనీ వాసులు, స్థానిక మహిళా మండలి సమీపంలోని డంపింగ్ యార్డ్ సమస్యను తక్షణమే పరిష్కరించిన కార్పొరేటర్ శ్రీ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. వర్షాకాలంలో ఈ డంపింగ్ యార్డ్ నుండి వచ్చే దుర్వాసన కాలనీవాసులకు తీవ్ర ఇబ్బందిగా మారింది. ప్రశాంత్ నగర్ కాలనీ అసోసియేషన్ ఫిర్యాదు చేయడంతో, కార్పొరేటర్ రెడ్డి ఈ ఉదయం వెంటనే చర్యలు చేపట్టారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (GHMC) సూపర్వైజర్ మరియు రామ్కీ వాహన సిబ్బందితో మాట్లాడి, డంపింగ్ యార్డ్‌ను తొలగించాలని ఆదేశించారు. GHMC సిబ్బందికి దుర్వాసన సమస్యను తీవ్రంగా హెచ్చరించారు. ఈ చర్యల ఫలితంగా, డంపింగ్ యార్డ్‌ను తొలగించడానికి వాహనం పంపించబడి, పరిసరాలు తక్షణమే శుభ్రం చేయబడ్డాయి. కాలనీ ప్రెసిడెంట్ బాలాజీ, కర్ణాకర్, భుజింగా రెడ్డి, రమేష్, పావని మరియు మహిళా మండలి సభ్యులు కార్పొరేటర్ గారి త్వరిత స్పందనను ప్రశంసించారు. కాలనీవాసులందరూ GHMC సిబ్బంది మరియు కార్పొరేటర్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ






సమావేశమయ్యారు. "మా కాలనీలో శుభ్రత మరియు ఆరోగ్యకరమైన వాతావరణం కోసం ఇది ఒక ముఖ్యమైన అడుగు," అని కాలనీ అధ్యక్షుడు బాలాజీ అన్నారు. కాలనీ అసోసియేషన్ మరియు GHMC యొక్క సమిష్టి కృషి హైదరాబాద్‌లోని ఇతర ప్రాంతాలకు ఆదర్శంగా నిలుస్తుంది.

# మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమం విజయవంతం




జులై 24(సమయం న్యూస్) మిషన్ పరివర్తన కార్యక్రమం తరపున భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ మోడల్ హై స్కూల్, గగన్ మహల్, దోమలగూడలో ఆంటీ నార్కొటిక్స్ అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు సుమారు 200 మంది విద్యార్థులు మరియు 10 మంది ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇంపాక్ట్ ట్రైనర్ టి. శ్రీతిరెడ్డి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో మత్తు పదార్థాల హానికర ప్రభావాలపై విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు విలువైన అవగాహన పొందారు. ఈ కార్యక్రమ విజయంలో కీలక పాత్ర పోషించిన ప్రిన్సిపల్ శ్రీమతి మధవి గారికి, ఉపాధ్యాయులకు మరియు విద్యార్థులకు హృదయపూర్వక కృతజ్ఞతలు. సమాజంలో మత్తు పదార్థాల వినియోగాన్ని నిరోధించేందుకు ఇలాంటి అవగాహన కార్యక్రమాలు కీలకమైనవి. భవిష్యత్తులోనూ ఇటువంటి కార్యక్రమాలు కొనసాగించి, యువతను సన్మార్గంలో నడిపించేందుకు అందరూ కలిసి కృషి చేద్దాం.

## ఈ నెల 27న నిర్వహించనున్న గ్రామ
# పరిపాలన అధికారి, లైసెన్సుడ్ సర్వేయర్ పరీక్షలు ఏర్పాట్లు పూర్తి..

* జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాల పల్లి.జూలై24( సమయం న్యూస్) : గురువారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో ఈ నెల 27వ తేదిన జరుగనున్న గ్రామ. పరిపాలన అధికారి, లైసెన్సుడ్ పరీక్షలు నిర్వహణపై రెవెన్యూ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, పంచాయతి రాజ్ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పాలన అధికారి పరీక్షను జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్నామని, 38 మంది అభ్యర్థులు పరీక్ష వ్రాస్తున్నారని తెలిపారు. అలాగే లైసెన్సుడ్ సర్వేయర్ పరీక్ష జిల్లా కేంద్రంలోని జివిటిసి కేంద్రంలో వ్రాత, ప్రాక్టీకల్ పరీక్షలు అదే రోజు ఉదయం, సాయంత్రం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్య ర్థులు చివరి నిమిషం వరకు వేచియుండకుండా ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని కలెక్టర్ సూచించారు. పరీక్ష నిర్వహణలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. ప్రశ్న, జవాబు పత్రాలను పోలీస్ భద్రత నడుమ తరలించాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్, సింగరేణి అధికారులకు సూచించారు. మంచినీరు సరఫరా చేయాలని, మున్సిపల్, పంచాయతి అధికారులు పరీక్షా కేంద్రాల్లో వ్యర్థాలు లేకుండా పరిశుభ్రం చేయాలని ఆదేశించారు. సిబ్బంది, పరీక్ష వ్రాసే అభ్యర్థులకు పరీక్షా కేంద్రాలలోకి సెల్ ఫోన్లు, వాచీలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, కాలిక్యూలేటర్స్ తీసుకెళ్లడానికి అనుమతి లేదని, నిశిత పరిశీలన తదుపరి విద్యార్థులను పరీక్ష కేంద్రాలకు అనింతించాలని తెలిపారు. తనిఖీ చేసే అధికారులు పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్స్ తీసుకెళ్లడానికి అనుమతి లేదన్నారు.

# మీడియా వాస్తవాలను వెలువరించాలి : జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల.జూలై 24 (సమయం న్యూస్) : ప్రింట్, ఎలక్ట్రానిక్ పాత్రికేయులు రాజ్యాంగం కల్పించిన పత్రిక స్వేచ్ఛను సద్వినియోగపరచుకుని ప్రజలకు ఉపయోగపడే విధంగా వాస్తవాలను తెలియజేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాస్వామ్యంలో పాత్రికేయ రంగానికి ప్రత్యేక స్థానం ఉందని, అభివృద్ధి, సంక్షేమం దిశగా ప్రభుత్వాలు చేపట్టే పథకాలు, కార్యక్రమాలను విస్తృత ప్రచారం చేయడం ద్వారా ప్రజలందరికీ తెలిపి పథకాల ఫలాలు పొందే విధంగా చేయడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తూ మారుమూల గ్రామాల నుండి అభివృద్ధి చెందిన పట్టణాల వరకు తమ పరిధిలో జరుగుతున్న అన్యాయాలను, ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసి పరిష్కరించడంలో పాత్రికేయులు తమ వంతు బాధ్యత నిర్వహిస్తారని తెలిపారు. మీడియా ద్వారా ప్రపంచానికి తెలియని ఎన్నో వాస్తవాలు బయటపడ్డాయని, ఎంతో మంది బాధితులకు అవసరమైన సహాయం, న్యాయం అందాయని తెలిపారు. కానీ, జిల్లాలో కొంతమంది పాత్రికేయులు అవాస్తవ వార్త కథనాలను ప్రచురిస్తూ వ్యాపార, వాణిజ్య సంస్థలలో, ప్రభుత్వ కార్యాలయాలలో, వ్యక్తిగత బెదిరింపులకు పాల్పడి డబ్బులు వసూలు చేస్తున్నట్లు తెలియవచ్చిందని తెలిపారు. పాత్రికేయులు తాము ప్రచురించే విషయాలపై పూర్తి నిజనిర్ధారణ చేసుకోవాలని తెలిపారు. జిల్లాలో కొంతమంది నకిలీ జర్నలిస్టుల కారణంగా అసలైన జర్నలిస్టులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఇలాంటి అవాస్తవాలను ప్రచురిస్తూ, బెదిరింపులకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.



# విద్యార్థులకు నాణ్యమైన బోధనతో పాటు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలి

* **జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**

కొమరం భీమ్ ఆసిఫాబాద్ జూలై 24,(సమయం న్యూస్): ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధనతో పాటు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లాలోని రెబ్బెన మండలం వంకులం గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి తరగతి గది, వంటశాల, ఆహారం నాణ్యత, హాజరు పట్టిక, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం సకాలంలో మధ్యాహ్నం భోజనం అందించాలని, ఆహారం తయారు చేసే సమయంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. బడి వయసు గల పిల్లలు ఎవరు బడి బయట ఉండకూడదని, బడి వయసు పిల్లలు, మధ్యలో బడి మానివేసిన పిల్లలను గుర్తించి పాఠశాలలు చేర్పించాలని తెలిపారు. విద్యార్థుల పఠన సామర్థ్యం, ఆరోగ్యం పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. తరగతి గదిలో విద్యార్థులను సబ్జెక్టులలో ప్రశ్నలు అడిగి వారి పఠన సామర్థ్యాలను పరీక్షించారు. అనంతరం మండలంలోని కైర్ గాం గ్రామంలో గల పల్లె దవాఖానను ఆకస్మికంగా తనిఖీ చేసి మందుల గది, వార్డులు, ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య అందించాలని, వర్షాకాలం అయినందున అంటువ్యాధులు ప్రబలకుండా పాటించవలసిన జాగ్ర త్తలను ప్రజలకు వివరించాలని తెలిపారు. గ్రామంలో జ్వర పీడితులను గుర్తించి వారికి వెంటనే వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. భారీ వర్షాల దృష్ట్యా నెలలు నిండిన గర్భిణులను సుఖ ప్రసవం కొరకు సురక్షిత ప్రాంతాలకు తరలించాలని తెలిపారు.



సమయం న్యూస్ వరంగల్ బీసీ రిజర్వేషన్లపై ఢిల్లీలో కాంగ్రెస్ అగ్ర నాయకుల రాహుల్ గాంధీ,కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గార్లతో జరిగిన ముఖ్య సమావేశంలో అటవీ,పర్యావరణ,దేవాదాయ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ గారు పాల్గొనడం జరిగింది.

# ప్రజలు వర్షాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు



వచ్చే మూడు రోజులు అతి భారీ వర్షాలు ఉన్నాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో విద్యుత్ వినియోగదారులు, ముఖ్యంగా రైతులు విద్యుత్ పట్ల అత్యంత జాగ్రత్త వహించాలని వరంగల్ జిల్లా సూపెరింటెండింగ్ ఇంజనీర్ గారు కోరారు. రైతులు, వినియోగదారులు సొంతంగా విద్యుత్ కు సంబంధించిన పనులు ఎట్టి పరిస్థితిల్లో చేయకూడదని వివరించారు . కంటికి కనపడని విద్యుత్ పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. ప్రతి వైర్లలో కరెంట్ ప్రసారం అవుతుందన్న అవగాహనతో మెలగాలని అన్నారు.

* తెగిపడిన, వేలాడుతున్న, వదులుగా మరియు తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను తాకరాదు, ప్రమాదకరంగా ఉన్నటువంటివి గమనించిన వెంటనే సంబంధిత విద్యుత్ సిబ్బందికి TGNPD CL టోల్ ఫ్రీ నం.1912 ద్వారా తెలియచేయగలరు.
* ఇండ్లలో బట్టలు ఆరవేసే జి.ఐ దండెము/ వైర్ల వలన విద్యుత్ వైర్లలో ఇన్సులేషన్ సరిగ్గా లేకపోవడం వలన దండెములకు విద్యుత్ సరఫరా అయ్యి షాక్ గురయ్యే ప్రమాదం ఉందని, కనుక ప్లాస్టిక్ దండెములను ఉపయోగించాలని, తద్వారా విద్యుత్ ప్రసారం కాకుండా విద్యుత్ ప్రమాదాలను నియంత్రించవచ్చన్నారు.
* అలాగే ఇంటి ముందు రేకులకు కూడా విద్యుత్ సరఫరా అయ్యే ప్రమాదం ఉందని వివరించారు. కనుక స్థంభం నుండి విద్యుత్ సరఫరా అయ్యే వైర్లను ఎట్టి పరిస్థితుల్లో దండెంలకు, రేకులకు తగలకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు.
* పశువుల యాజమానులు మేతకు తీసుకువెళ్ళినప్పుడు కరెంట్ ట్రాన్స్ఫార్మర్లు, స్థంబాలు దగ్గరికి వెళ్లకుండా కాపరి వాళ్ళు జాగ్రత్త వహించాలని కోరారు . ఒక వేళా కరెంట్ వైర్లు కింద పడి ఉంటె కాపరి వాళ్ళు గమనించి పశువులను వాటిని తాకకుండా అప్రమత్తం చేయాలనీ కోరుతున్నామన్నారు .
* ఇంటి వైరింగ్ కు సరైన ఎర్తింగ్ చేయండి మరియు నాణ్యమైన ప్లగ్గులు, సెల్ ఫోన్ చార్జర్లను ఉపయోగించండి. వ్యవసాయ మోటార్లకు, గృహాలలో నాణ్యత గల, అతుకులు (joints) లేని సర్వీసు వైరును మాత్రమే ఉపయోగించండి.
* సెల్ ఫోన్ ఛార్జింగ్ పెట్టి తడి చేతులతో తాకి మాట్లాడం వలన షాక్ కు గురై చనిపోతున్నారు. దయచేసి చార్జింగ్ బంద్ చేసి మాట్లాడవలసిందిగా వినియోగదారులను కోరడమైనది.
* ఎవరికైనా పొరపాటున కరెంట్ షాక్ సంభవిస్తే దగ్గరలోని వ్యక్తులు షాక్ కు గురైన వ్యక్తిని రక్షించాలన్న ఆతృతతో ప్రమాదం సంభవించిన వ్యక్తిని ముట్టుకోరాదు. షాక్ కు గురైన వ్యక్తిని వేరు చేయడానికి విద్యుత్ ప్రవహించని (కర్ర, ప్లాస్టిక్ లాంటి) వస్తువులను వాడడమే సరియైన పరిష్కారం.
* ముఖ్యంగా రైతు సోదరులు తమ వ్యవసాయ అవసరాల నిమిత్తం నాణ్యతలేని వ్యవసాయ పంపు సెట్లను వినియోగించినప్పుడు కరెంటు మోటార్లు, ఫుట్ వాల్వులు, సర్వీసు వైర్లకు ఇన్సులేషన్ విద్యుత్ ప్రసారం జరిగి ప్రమాదాలు జరుగుతున్నాయి. కావున, కరెంటు మోటార్లను కాని, పైపులను కాని, ఫుట్ వాల్వులను కాని ఏమరపాటుతో తాకకూడదు. వ్యవ సాయ పంపు సెట్లను మరియు స్టార్టర్లను విధిగా ఎర్త్ చేయవలెను. విద్యుత్ ప్రమాదాలు ఎర్త్ చేయబడని పరికరాల వల్లే జరుగుతాయి. ఎర్త్ చేయబడని మోటార్లు, స్టార్టర్లు, జి.ఐ. పైపులు మరియు ఫుట్ వాల్వ్లు తాకడం అత్యంత ప్రమాదకరం. ఎర్తింగ్ అనేది చాలా సులభంగా చేసుకోవచ్చు .
* రైతులు, వినియోగదారులు కరెంట్ పనులను సొంతంగా చేసుకొకూడదని, అర్హత కలిగిన ఎలెక్ట్రిషియన్ తో పనులు చేసుకోగలని విజ్ఞప్తి చేస్తున్నారు.
* విద్యుత్ కంచె ల వలన రైతులకు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. కావున రైతులు అప్రమతంగా ఉండాలని, ఎవరైనా విద్యుత్ కంచెలు ఏర్పాటు చేస్తే సంబంధిత పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయాలని కోరుతున్నాము .
* విద్యుత్ కంచె ఏర్పాటు చేయడం చట్ట రీత్యా నేరం అని ఆయా రైతులకు తెలుపగలరు.
* రైతులు ట్రాన్స్ ఫార్మర్ల వద్ద అధికారంగా ఫ్యూజులు మార్చడం, రిపేరుచేయడం, ఎబి స్విచ్లు ఆపరేట్ చేయడం మరియు కాలిన తీగలను సరిచేయడం ప్రమాదకరం. ఎట్టి పరిస్థితుల్లో చేయకూదని విద్యుత్ సిబ్బందికి తెలియజేయాలని కోరారు. గ్రామీణ వినియోగదారులు తమ పరిధిలోని క్షేత్ర స్థాయి విద్యుత్ సిబ్బంది లైన్మెన్, లైన్ ఇన్స్పెక్టర్, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ మరియు సబ్ ఇంజనీర్, సెక్షన్ ఆఫీసర్ గార్లను సంప్రదించి వారి సేవలను పొందండి. ఎటువంటి విద్యుత్ సమస్య తలెత్తిన Tఎన్పీడీసీఎల్ టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు సంప్రదించాలని కోరారు.

# సిరికొండలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు..

* **పీ.హెచ్.సీ, ప్రభుత్వ బడులు, తహసీల్దార్ కార్యాలయం, ఎరువుల గిడ్డంగి పరిశీలన**
* **ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, డబుల్ బెడ్ రూంల సందర్శన**





నిజామాబాద్ జూలై 24 (సమయం న్యూస్): సిరికొండ మండల కేంద్రంలో కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి గురువారం ఆకస్మిక తనిఖీలు చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ ఉన్నత, ప్రైమరీ పాఠశాలలు, పీఏసీఎస్ ఎరువుల గిడ్డంగి, తహసీల్దార్ కార్యాలయాలను సందర్శించారు. స్థానికంగా లబ్ధిదారులు చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. డబుల్ బెడ్ రూం ఇళ్ల సముదాయాన్ని సైతం సందర్శించిన కలెక్టర్, అర్హులైన వారికి కేటాయించేలా ప్రభుత్వ మార్గ దర్శకాలకు అనుగుణంగా జాబితా రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ముందుగా ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. హాజరు పట్టిక ప్రకారం వైద్యాధికారి, సిబ్బంది విధుల్లో ఉన్నారా లేదా అని పరిశీలించారు. పీ.హెచ్.సీ ద్వారా అందిస్తున్న వైద్య సేవల గురించి మెడికల్ ఆఫీసర్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అన్ని రకాల ఔషధాలు సరిపడా అందుబాటులో ఉండాలని, సీజనల్ వ్యాధుల నియంత్రణకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, గ్రామాలలో విరివిరిగా ఆరోగ్య శిబిరాలను నిర్వహించాలని సూచించారు. అనంతరం కలెక్టర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. మధ్యాహ్న భోజనం కోసం వండిన ఆహార పదార్థాలను పరిశీలించి, మెనూ ప్రకారం ఉన్నాయా అని తనిఖీ చేశారు. నీటి వసతి, టాయిలెట్స్, తరగతి గదులను పరిశీలించి, బడులలో అందుబాటులో ఉన్న సౌకర్యాలను గమనించారు. ఇంకనూ ఏమైనా మౌలిక వసతులు అవసరం ఉన్నట్లయితే, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా ప్రతిపాదనలు సమర్పించాలని ఎంఈఓ రాములుకు, ప్రధానోపాధ్యాయులు సతీశ్, నరేష్ లకు సూచించారు. ఉచిత పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తులు వచ్చాయా అని ఆరా తీశారు. ప్రభుత్వ బడులలో మెరుగపడిన సదుపాయాలు, నాణ్యమైన విద్యా బోధన గురించి వివరిస్తూ, విద్యార్థుల ప్రవేశాలు గణనీయంగా జరిగేలా చొరవ చూపాలన్నారు. తరుచూ బడికి గైర్హాజర్ అయ్యే విద్యార్థులను గుర్తిస్తూ, క్రమం తప్పకుండా తరగతులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటూ, పాఠశాలల నిర్వహణ మరింతగా మెరుగుపడేలా అంకితభావంతో కృషి చేయాలని హెచ్.ఎంలకు హితవు పలికారు. గ్రామాభివృద్ధి కమిటీ తోడ్పాటుతో విద్యార్థులకు ఐడి కార్డులు, క్రీడా దుస్తులు సమకూర్చడం పట్ల కలెక్టర్ అభినందించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యల గురించి తహసీల్దార్ రవీందర్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోజువారీ లక్ష్యాన్ని నిర్దేశించుకుని నిర్ణీత గడువు లోపు అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా కృషి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి అమలులో జిల్లాను ముందంజలో నిలిపేలా చిత్తశుద్ధితో పని చేయాలని హితవు పలికారు. కొత్త రేషన్ కార్డులు, పేర్ల నమోదు కోసం వచ్చిన దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ, అర్హులకు ఆమోదం తెలుపాలని అన్నారు. ప్లాట్ల క్రమబద్ధీకరణ కోసం ఎల్ఆర్ఎస్ కింద నిర్ణీత రుసుము చెల్లించిన దరఖాస్తుదారులకు సత్వరమే ప్రభుత్వం ప్రొసీడింగ్స్ అందించాలన్నారు. కాగా, పీఏసీఎస్ ఎరువుల గోడౌన్ ను సందర్శించి, ఎరువుల నిల్వలను కలెక్టర్ పరిశీలించారు. ఎరువులు పక్కదారి పట్టకుండా గట్టి పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. వివిధ నిర్మాణ దశలలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను కలెక్టర్ సందర్శించి, త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఇళ్ల నిర్మాణాలకు ప్రభుత్వ పరంగా అవసరమైన తోడ్పాటును అందిస్తున్నామని గుర్తు చేశారు. అనంతరం రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణ సముదాయాన్ని సందర్శించి, అర్హులైన లబ్ధిదారులకు వాటిని కేటాయించేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ మనోహర్ రెడ్డికి సూచించారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

## ఆన్లైన్ తరగతులు ఉపయోగించుకుని
# విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలి

* **జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**



భద్రాద్రి కొత్తగూడెం జూలై24 (సమయం న్యూస్) : రాష్ట్ర ప్రభుత్వం, ఖాన్ అకాడమీ సంయుక్త నిర్వహణలో కేజీబీవీ విద్యార్థులకు 6 నుండి 12వ తరగతి వరకు భౌతిక రసాయన శాస్త్రాలు మరియు గణితం పై ఆన్లైన్ క్లాసులు నిర్వహిస్తున్నదని, దీనిని విద్యార్థులు సమర్థవంతంగా వినియోగించుకొని మంచి విద్యాసామర్థ్యాలు సాధించడంతోపాటు పోటీ పరీక్షలలో మంచి ఫలితాలు సాధించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ విద్యార్థినులకు సూచించారు. పాల్వంచలోని కేజీబీవీ విద్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించిన ఆయన అక్కడ పిల్లలు ఖాన్ అకాడమీ ద్వారా ఏర్పాటైన ఆన్లైన్ తరగతులను, వాటిని పిల్లలు వినియోగిస్తున్న విధానాన్ని పరిశీలించారు. అనంతరం విద్యాలయంలోని గ్రంథాలయాన్ని కంప్యూటర్ ల్యాబ్ ను పరిశీలించి పిల్లలకు అవసరమైన పుస్తకాలను ఎక్కువగా తప్పించుకోవాలని ఏమేమి పుస్తకాల అవసరం పిల్లలకు ఉండదు ఆ పుస్తకాల జాబితాను తనకు అందజేయాలని, అదేవిధంగా ప్రస్తుతం ఉన్న ఏడు కంప్యూటర్లకు తోడు ఇంకా ఎన్ని కంప్యూటర్లు అవసరము తెలియజేస్తే వీటన్నింటినీ అందజేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. పాఠశాలకు కావలసిన మౌలిక వసతుల విషయంలో ఎటువంటి రాజీ పడకుండా అవసరమైన అన్ని వస్తువులు కల్పించాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. అదేవిధంగా పాఠశాలకు కావలసిన ఇంటర్నెట్ సౌకర్యాన్ని కూడా కల్పించాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. పాల్వంచ కేజీబీవీని ఒక మోడల్ కేజీబీవీ గా అభివృద్ధి పరిచి రాష్ట్రంలోని ఉన్నత స్థాయిలో నిలబెట్టడానికి అందరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. వెంకటేశ్వర చారి, జిల్లా అకాడమిక్ మోనిటరింగ్ అధికారి ఏ. నాగరాజు శేఖర్, కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి ఎస్ కే సైదులు, బాలిక విద్య కోఆర్డినేటర్ జె. అన్నామని, విద్యాసాక్ ఇంజనీరింగ్ అధికారులు, పాల్వంచ తాసిల్దార్ పాల్గొన్నారు.

## సంపాదకీయం

# డబుల్ ఇంజన్ లేకుంటే పట్టించుకోరా?

రాష్ట్రాల్లో బిజెపి ప్రభుత్వం లేకుంటే...అక్కడ అభివృద్ధి పనులు సాగవా? అక్కడి ప్రజలను దేశప్రజలుగా బిజెపి చూడడం లేదా...రాష్ట్రం ఏదైనా బిజెపి అధికారంలో ఉండి డబుల్ ఇంజిన్ సర్కార్ ఉంటేనే సహకారం అందిస్తారా? ఇప్పుడు తెలంగాణ విషయంలో అదే కనిపిస్తోంది. ఎపితో పోలిస్తే తెలంగాణ పట్ల నిర్లక్ష్య వైఖరి కొట్టొచ్చినట్లుగా కనిపిస్తోంది. ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం ఉండొచ్చు గాక..ప్రజలనుపీడిరచడం ఎందుకు. పథకాలను ఆపడం ఎందుకు..నిధులను ఆపడం ఎందుకు...గత పదేళ్ల బిఆర్ఎస్ హయాంలోనూ... ఇప్పుడు కాంగ్రెస్ హయాంలోనూ ఇదే జరుగుతోంది.అవినీతి జరిగితే చర్యలు తీసుకోరు.కేవలం విమర్శలు చేసి ఊరుకుంటున్నారు. ఇలా చేయబట్టే కాళేశ్వరం విషయంలో లక్షకోట్లు తెలంగాణ ప్రజలు మునిగారు. ఇక ఎపిలో ఈ ఏడాదిలో నిధులు వరదలా పారుతున్నాయి. కేంద్రమంత్రులు ఎపికి క్యూ కట్టారు. వరాలు కోరుడు ఆలస్యం అన్నట్లుగా అన్నీ నెరవేరుస్తున్నారు. అక్కడి కేంద్రమంత్రులు నిలబడి సమస్యలను ప్రస్తావిస్తూ.. పరిష్కారాలు వెదుకుతున్నారు. దీనికి ఎవరికీ అభ్యంతరం లేదు. అక్కడా అభివృద్ధి జరగాల్సిందే. కానీ తెలంగాణను వెనకేయడం మాత్రం సరికాదు. కానీ తెలంగాణలో మాత్రం ఇద్దరు కేంద్ర మంత్రులు దుమమెత్తి పోయడానికే ఉన్నారు. నిరంతరాయంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తిట్టడానికే సరిపోతోంది. రాజకీయంగా తిట్టు ఎలా ఉన్నా...ఢల్లీ స్థాయిలో నిలబడి తెలంగాణకు రావాల్సిన నిధులు, పనులను సాధించాల్సి ఉంది. కానీ బండి సంజయ్, కిషన్ రెడ్డిలు అలా చేయడం లేదు. నిస్సిగ్గుగా..నిర్లజ్జగా తెలంగాణ పట్ల చూపిస్తున్న వివక్ష గురించి ఎంత తక్కువగా చెప్పుకుంటే అంత మంచిది. నిజంగానే మోడీ తెలంగాణ పట్ల కక్షసాధింపు చాటుకున్నారు. ఒక్క పైసా కూడా కేటాయింపులు లేకుండా కొన్ని రాష్ట్రాలను నిర్లక్ష్యం చేశారు. మొన్నటి బడ్జెట్లో తెలంగాణకు అన్యాయం చేశారు. ఇందులో నూటికినూరు శాతం నిజం. కేవలం ఎన్‌డిఎ భాగస్వామ్య రాష్ట్రాలకు మాత్రమే మేలు కలిగేలా తీసుకున్న నిర్ణయాలు సరికాదు. నిజానికి తెలంగాణ లేదా ఏ రాష్ట్రం అభివృద్ధి చెందినా అది దేశం అభివృద్ధికిందకే లెక్క. కానీ అలాంటి ప్రతిపాదనలు తెలంగాణ విషయంలో ఏమీ జరగలేదు. సిఎం రేవంత్ రెడ్డి, మంత్రులు పలుమార్లు ఢల్లీచుట్టు తిరిగి వినతిపత్రాలు సమర్పించినా..సున్నా చూపారు. తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్రం చుట్టూ తిరుతామని, అభివృద్ధి వేరు, రాజకీయాఆలు వేరని సిఎం రేవతం పదేపదే చెబుతున్నారు. ఏనాడు కూడా రాష్ట్రానికి సంబంధించిన పనులు, నిధులపై సిఎం రేవంత్‌తో ఇద్దరు కేంద్రమంత్రులు చర్చించలేదు. ఎన్నో ఆశలతో ఇచ్చిన వినతిపత్రాల ను చిత్తు కాగితాల కింద మార్చినట్లుగా కనిపిస్తోంది. తెలంగాణకే కాదు దేశం మొత్తం మీద బిజెపియేతర రాష్ట్రాల పరిస్థితి ఇలాగే ఉందేమో. అధికారంలో తాము లేకపోతే పట్టించు కోబోమని చెప్పకనే చెబుతున్నారు. అలాగే పేదలను గట్టెక్కించే ప్రయత్నాలు జరగలేదు. ధరలు ఎలా తగ్గించాలో చెప్పడంలేదు. ధరల పెరుగుదలకు కారణమై, సామాన్యుల దైనందిన జీవితాన్ని అతలాకుతలం చేస్తున్న ద్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి ఎలాంటి చర్యలూ ప్రకటించలేదు. ఈ దశాబ్ది ఆఖరికి పదికోట్ల ఉద్యోగాలు సృష్టిస్తామని ఘనంగా పేర్కొన్నా అందుకు తగిన కార్యాచరణ, నిధుల కేటాయింపూ కనపడ లేదు. ఉద్యోగాలు సృష్టిస్తామన్న మాట, గతంలో మోడీ ఇచ్చిన ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల హామీలన్నీ డొల్లగా కనిపిస్తోంది. వ్యవసాయ రంగం మీద, ఉపాధి హామీ పథకం మీదా గతంలో మాదిరిగానే మోడీ ప్రభుత్వపు చిన్నచూపు కొనసాగింది. గ్రామీణ వ్యవసాయ కార్మికులకు, చిన్న రైతులకు, పేదలకు తోడ్పాటునిస్తున్న ఉపాధి హామీకి నిధులను తెగ్గోసింది. పాలమూరురంగారెడ్డి విషయం పేర్కొనలేదు. ట్రిపుల్ ఆర్ గురించి మాట్లాడడంలేదు. తెలంగాణలోని ప్రాజెక్టులను జాతీయ హోదా ఇవ్వాలని 10 ఏళ్లుగా విజ్ఞప్తి చేస్తున్నా ఆ దిశగా కేంద్రం పట్టించుకోకపోవడం దారుణం. గత 10 ఏళ్లుగా ప్రతి బడ్జెట్‌లో తెలంగాణ కు కేంద్రం మొండిచేయి చూపడంతో పాటు, అనేక పనులను పెండిరగ్‌లో పెడుతున్నారు. కంటోన్మెంట్ నుంచి కరీంనగర్,నిజామాబాద్ రోడ్ల విస్తరణ 12 ఏళ్లయినా ముందుకు సాగడం లేదు. విభజన సమస్యలకు చాపచుట్టేశారు. ప్రస్తుతం తెలంగాణ నుంచి బిజెపికి చెందిన ఎంపిలను ఎనిమిది మంది గెలిపించినా రాష్ట్రానికి నరేంద్ర మోడీ నిధులు కేటాయించక పోవడం దారుణం కాక మరోటి కాదు. తెలంగాణలోని వెనుకబడిన జిల్లాలకు నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేసినా కేంద్రం మాత్రం కనీసం పట్టించుకోవడంలేదు. తెలంగాణ లోని ఏ ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టుకు నిధులు కేటాయించకపోగా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును ఏఐబిపి స్కీంలోకి తీసుకోకపోవడం విశేషం. తెలంగాణకు ప్రత్యేకంగా కేంద్ర ప్రభుత్వం ఒక్క కొత్త ప్రాజెక్టును ప్రకటించలేకపోవడం విశేషం. సిరిసిల్లకు మెగా పవర్ లూమ్ క్లస్టర్, వరంగల్ టెక్స్ టైల్ పార్కుకు ఆర్థిక సాయం, తెలంగాణలోని ఇండస్ట్రియల్ కారిడార్లకు నిధులు ఇవ్వడంలో కేంద్రం మొండిచేయి చూపింది. ఎపి రీ ఆర్గనైజేషన్ యాక్ట్‌లో హామీ ఇచ్చిన బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీలను పక్కన పడేశారు. తెలంగాణకు జాతీయ విద్యాసంస్థల కేటాయింపులకు సంబంధించి ఎలాంటి పురోగతి లేదు. తెలంగాణ కోసం ఏమి చేయదల్చుకున్నారో చెప్పాలి. అవసరమైతే కేంద్రంతో కొట్లాడి తెలంగాణ ఆత్మగౌరవం చాటడంలో కేంద్రమంత్రులు ముందు నిలబడాలి. తెలంగాణ ఫస్ట్.. తరవాతే రాజకీయం అన్నది పంథా కొనసాగాలి. ఇక్కడ కాంగ్రెస్ ఉన్నా, రేపు బిజెపి వచ్చినా అభివృద్ధి జరగాలి.

# కేటీఆర్ స్ఫూర్తితో సమాజ సేవకులమవుతాం

* మాజీ జెడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి
* గిఫ్ట్ ఏ స్మైల్ కింద 150 మంది మహిళలకు కుట్టు మిషన్లు,5 మంది వికలాంగులకు స్కూటీల పంపిణీ చేసిన పట్నం అవినాష్ రెడ్డి

సమయం న్యూస్, షాబాద్, జూలై 24 : తెలంగాణ ఉద్యమ నేతగా,మంత్రిగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీ ఆర్) స్ఫూర్తితో సమాజ సేవకు, పేదలను ఆదుకునే సేవా భావానికి అలవాటు పడతామని బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు, షాబాద్ మాజీ జెడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి అన్నారు. కేటీఆర్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని షాబాద్ లోని స్టార్ గార్డెన్ లో ఆయన సొంత డబ్బులతో 150 మంది నిరుపేద మహిళలకు కుట్టుమిషన్లను, ఐదు మంది వికలాంగులకు స్కూటీలను అందించారు. ఈ సందర్భంగా పట్నం అవినాష్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ జాతిపిత కెసిఆర్ అడుగుజాడల్లో యువనేతగా కేటీఆర్ తెలంగాణ సమాజ పునర్నిర్మాణం కోసం చేస్తున్న సేవలో తాను భాగస్వామ్యం అవుతానని, ఇందులో భాగంగానే ఇప్పటివరకు దాదాపుగా రెండు కోట్ల వరకు స్కూటీలను, కుట్టు మిషన్లను, ట్రై సైకిళ్లను అందించినట్లు అవినాష్ రెడ్డి వెల్లడించారు. సమాజంలో పదవుల కంటే ప్రజా సేవతో ఉన్న సంతోషం, ఆనందం ఇంకొకటి ఉండదని అన్నారు. రాజకీయాలకు అతీతంగా షాబాద్ మండలం తో పాటు రంగారెడ్డి జిల్లాలో ఎక్కడైనా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని పేదల కోసం అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. దేశంలోని యువ నేతల్లో ఒకరు గారి నిలుస్తున్న కేటీఆర్ తెలంగాణ రాజకీయ వ్యవస్థలో ధ్రువతారని ఆయన స్ఫూర్తి అందరికీ అవసరమని చెప్పారు. ఎన్నికలు రాజకీయాలతో సంబంధం లేకుండా కెసిఆర్ గారి అడుగుజాడల్లో తెలంగాణ సమాజాభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని అవినాష్ రెడ్డి వివరించారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు పోలీస్ శాఖ సిద్ధం కావాలి

* గజ్వేల్ ఏసిపి కె.నర్సింలు..



రాయపోల్, జూలై25 : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు పోలీస్ శాఖ సంసిద్ధంగా ఉండాలని సమస్యాత్మక గ్రామాలలో ప్రత్యేక నిఘా ఉంచాలని గజ్వేల్ ఏసిపి కె. నర్సింలు అన్నారు. గురువారం రాయపోల్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా జరిగేందుకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగానే గ్రామాలలో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలన్నారు. శాంతిభద్రతలు పరిరక్షణలో సీసీ కెమెరాలు కీలకమని, అన్ని గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా ప్రజలు, ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలకు అవగాహన కల్పించి ప్రోత్సహించాలన్నారు. ఇప్పటికే గ్రామాలలో ఉన్న సీసీ కెమెరాలు పనిచేయకపోతే వాటిని రిపేర్ చేయించాలన్నారు. మండలంలో సమస్యాత్మక గ్రామాలను గుర్తించి గ్రామ ప్రజలకు కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు. గ్రామాలలో దొంగతనాలు, నేరాలు జరగకుండా గ్రామాలలో ఉండే ప్రజా ప్రతినిధులు, వ్యాపారవేత్తలు, స్వచ్ఛంద సంస్థలు, సామాజికవేత్తలు ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటుకు సహకరించాలని తెలిపారు.ప్రతి కేసులో పారదర్శకంగా పరిశోధన కొనసాగాలని తెలిపారు. కేడీలు, డిసీలు, సస్పెక్ట్ లు రౌడీలపై మరింత నిఘా ఉంచాలని తెలిపారు. అధికారులు సిబ్బంది విధి నిర్వహణలో అలసత్వం వహించవద్దని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి ప్రతిరోజు ఉదయం, సాయంత్రం వాహనాల తనిఖీ నిర్వహించి హెల్మెట్, సీట్ బెల్ట్, డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ డాకుమెంట్స్, ఇన్సూరెన్స్ తదితర అంశాలపై వాహనదారులకు అవగాహన కల్పించాలని తెలిపారు. గ్రామాలను సందర్శించినప్పుడు గ్రామాలలో ఏం జరుగుతుంది? ఏం జరగబోతుందని ముందస్తు సమాచారం సేకరించాలని తెలిపారు. ప్రోయాక్టివ్ పోలీసింగ్ విధులు నిర్వహించాలన్నారు.సైబర్ నేరాలు, గంజాయి ఇతర మత్తు పదార్థాలు తదితర అంశాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. బెట్టింగ్ సైబర్ నేరాల గురించి యువకులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తొగుట సిఐ షేక్ లతీఫ్, రాయపోల్ ఎస్ఐ కుంచెం మానస, ఏఎస్ఐ లు దేవయ్య, కృష్ణంరాజు, హెడ్ కానిస్టేబుల్ కనకయ్య, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు

- జిన్నారం, గుమ్మడిదల మండలాలలో సంబరాలు





పటాన్ చెరు(జిన్నారం, గుమ్మడిదల), జూలై 24, సమయం న్యూస్ : సంగా రెడ్డి జిల్లా, జిన్నారం గుమ్మడిదల మండలాలలో ఘనంగా మాజీ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిన్నారం మండలంలోని మాదారం గ్రామంలో కేక్ కట్ చేసి, మొక్కలు నాటి జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది. గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని సిజిఆర్ ట్రస్ట్ కార్యాలయంలో కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేసి సంబరాలను చేశారు. ఈ సందర్భంగా సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ కేటీఆర్ నాయకత్వం రాష్ట్రానికి విశేషమైన ప్రగతిని తీసుకువచ్చిందని ప్రశంసించారు. గ్రామీణ అభివృద్ధి యువత ఆకాంక్షకు న్యాయం చేయడంలో ఆయన పాత్ర కీలకమన్నారు. కేటీఆర్ లాంటి ప్రజా నేత జన్మదినాన్ని జరపడం గొప్ప గౌరవంగా భావిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, వెంకటేశం గౌడ్, సురేందర్ గౌడ్, మండల అధ్యక్షులు రాజేష్, కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి. మాజీ సర్పంచులు శివరాజ్, ఆంజనేయులు, నరేందర్, జనార్ధన్, రాజశేఖర్, శ్రీనివాస్ రెడ్డి, దోమడుగు శంకర్, నాయకులు దేవేందర్ రెడ్డి, మొగులయ్య, మంద భాస్కర్ రెడ్డి, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, వినోద్, గోపాల్, భార్గవ్, ప్రభాకర్ రెడ్డి, సత్యనారాయణ, శ్రీనివాస్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్,నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## వర్షా కాలం పూర్తి అయ్యే వరకూ

# జిహెచ్ఎంసి నుంచి హైడ్రాకు పూర్తి సహకారం ఉంటుంది

: కమీషనర్ ఆర్.వి.కర్ణన్

* విపత్తు నిర్వహణ కు హైడ్రా ప్రధాన బాధ్యత
* క్షేత్ర స్థాయిలో జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు, హైడ్రా టీమ్ గా కలిసి పని చేయాలి
* వర్షా కాల సీజన్ లో నగర ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలి
* జీహెచ్ఎంసీ, హైడ్రా ట్రాఫిక్, ఫైర్ శాఖల అధికారుల సమన్వయ సమావేశంలో కమిషనర్ ఆర్ వి కర్ణన్ స్పష్టీకరణ



హైదరాబాద్, జూలై 24(సమయం న్యూస్): మాన్సూన్ ఎమర్జెన్సీ విపత్తుల సమయంలో హైడ్రా, జీహెచ్ఎంసీ అధికారులు సమన్వయంతో పనిచేసి నగర ప్రజలకు అసౌకర్యం కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆర్. వి.కర్ణన్ అధికారులను ఆదేశించారు. విపత్తు నిర్వహణ, ప్రతిస్పందనకు హైడ్రా ప్రధాన బాధ్యత, మాన్సూన్ సీజన్ లో జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులు సాంకేతికంగా, లాజిస్టిక్, రిసోర్స్ పరంగా హైడ్రా కు వార్డు, సర్కిల్, జోనల్ వారిగా పూర్తి సహకారం అందించాలని అన్నారు. గురువారం సాయంత్రం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో వర్షాకాల సీజన్ లో ఉత్పన్నమయ్యే సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఇ, డి.ఇ.ఇ,ఏఈఈ, ట్రాఫిక్, ఫైర్, హైడ్రా అధికారుల మధ్య సమన్వయం పెంచేందుకు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్, హైడ్రా కమిషనర్ ఎ.వి రంగనాథ్ లు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశంలో జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ మాట్లాడుతూ... వర్షాకాల సీజన్ లో ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొనేందుకు హైడ్రా కు జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం సంపూర్ణంగా సహకరిస్తుందన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఓపెన్ నాలా డీ - సిల్టింగ్, నిర్వహణ, కొత్తగా నిర్మించిన సంపుల నిర్వహణ జిహెచ్ఎంసి చూసుకుంటుందని, లేక్ లలో నీటి నిల్వ స్థాయి సమాచారాన్ని హైడ్రాతో పంచుకుంటూ లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తామని అన్నారు. హైడ్రా కమిషనర్ ఎ.వి రంగనాథ్




మాట్లాడుతూ... నగరంలోని 11 అండర్ పాస్ ల నిర్వహణ బాధ్యత హైడ్రా తీసుకుంటుందని చెప్పారు. ఫ్లై ఓవర్ ల పై వర్షపు నీరు నిలువకుండా చూసేందుకు వర్షపు నీరు వెళ్లే మార్గాలను క్లీనింగ్ బాధ్యత తాము చేస్తామని అన్నారు. క్యాచ్ పిట్ లలో డీ సిల్టింగ్ బాధ్యతలను, నాలా సేఫ్టీ ఆడిట్ బాధ్యతలు తాము చూస్తామని అన్నారు. క్యాచ్ పిట్ లలో డీ సిల్టింగ్ చేయగా వచ్చే మట్టిని తరలించేందుకు వీలుగా వార్డు వారి గా ట్ పాయింట్ ల ఏర్పాటుకు జీహెచ్ఎంసీ సహకరించాలని రంగనాథ్ సూచించారు. సమావేశంలో జోనల్ కమిషనర్ లు అనురాగ్ జయంతి, అపూర్వ చౌహాన్, హేమంత్ సహదేవరావు, రవి కిరణ్, వెంకన్న, చీఫ్ ఇంజనీర్ రత్నాకర్, ప్రాజెక్ట్స్ చీఫ్ ఇంజనీర్ భాస్కర్ రెడ్డి, లేక్స్ చీఫ్ ఇంజనీర్ కోటేశ్వర రావు, డి ఎఫ్ ఓ పాపారావు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ ప్రజల ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి..

- **వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

సమయం న్యూస్, వరంగల్ : ప్రజలు అందించే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ నెక్కొండ పోలీస్ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ గురువారం నెక్కొండ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. తనిఖీలకై పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు పోలీస్ అధికారులు పూలమొక్కలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసులు సీపీకి గౌరవ వందనం చేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ పోలీస్ సిబ్బంది నిర్వహించిన పరేడ్ తో పాటు కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేశారు.



ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ రిసెప్షన్, సిసిటిఎన్ఎస్ విభాగాల పనీతీరును సంబంధిత పోలీస్ సిబ్బందిని సిపి అడిగి తెలుసుకున్నారు. తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేయడంతో పాటు, పెండిరగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అలాగే స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లు, అనుమానితులు, కేడీ, డిసిలు, మిస్సింగ్, ఆస్తి నేరాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించిన పోలీస్ కమిషనర్ సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలంటే ప్రతి పోలీస్ ఉద్యోగి నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలి. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులు ఆలకించాల్సిన బాధ్యత అందరిపై ఉంది అని సీపీ పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, నెక్కొండ సిఐ శ్రీనివాస్, ఎస్.ఐ మహేందర్ పాల్గొన్నారు.



## బాధిత కుటుంబానికి పరామర్శ

* **మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్..**

రాయపోల్,జూలై25: రాయపోల్ మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ మండల సీనియర్ నాయకులు గల్వ జీవన్ రెడ్డి తమ్ముడు సత్తిరెడ్డి లారీ ఢీకొని మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్సీ ఫారుక్ హుస్సేన్ బాధిత కుటుంబాన్ని గురువారం పరమార్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న వయసులో సత్తిరెడ్డి మృతి చెందడం ఎంతో బాధాకరమని సంతాపం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబానికి తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని, కుటుంబ సభ్యులు అధైర్య పడవద్దని భరోసా కల్పించారు.అయన వెంట ఉమ్మడి మండల బిఆర్ఎస్ నాయకులు చింతకింది మంజూరు,మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ,జెడ్పిటిసి యాదగిరి, అంకిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ రాజిరెడ్డి,తాజా మాజీ సర్పంచ్ వెంకట నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ కమ్మరి శ్రీనివాస్ చారి. వివిధ గ్రామాలకు చెందిన నాయకులు తదితరులు కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# సామాన్య కార్యకర్త ఇంట్లో జన్మదిన వేడుకలు

* **బిఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్ ఇంట్లో మాజీ మంత్రి భోజనం**
* **అండగా నేనుంటానని కేటీఆర్ భరోసా**

పటాన్ చెరు, జూలై 24, సమయం న్యూస్ : సామాన్య కార్యకర్త బిఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్ నల్లబాలు అలియాస్ 'శశిధర్ గౌడ్' ఇంట్లో గురువారం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల రామారావు తన జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. సంగారెడ్డి జిల్లా ఇంద్రేశం గ్రామంలో గల బిఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్ శశిధర్ గౌడ్ ను తన నివాసంలో కేటీఆర్ పరామర్శించారు. కేటీఆర్ జన్మదిన సందర్భంగా శశిధర్ గౌడ్ ఇంట్లో కేక్ కట్ చేసి సుధీర్ కుటుంబ సభ్యులతో జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. రేవంత్ సర్కార్ బనాయించిన అక్రమ కేసులో అరెస్ట్ అయ్యి ఇటీవల జైలు నుండి విడుదలైన నల్ల బాలు ఇంట్లో, ఎక్కడినుండి అయితే పోలీసులు దుర్మార్గంగా అన్నం ముందు నుండి తీసుకువెళ్లి అరెస్టు చేశారో, అక్కడే కేటీఆర్ భోజనం చేయడం జరిగింది. ఈ సందర్భంగా శశిధర్ గౌడ్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, అన్ని విధాలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.





## పోచయ్య మరణం బాధాకరం

* **బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి..**

తొగుట, జూలై 24 (సమయం న్యూస్) : మండలంలోని వెంకట్రావుపేట కు చెందిన బ్యాగరి పోచయ్య అకాల మరణం బాధాకరమని మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి విచారం వ్యక్తం చేశారు. బ్యాగరి పోచయ్య అనారోగ్యంతో నిన్న రాత్రి మరణించగా ఆయన మృత దేహానికి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం అందించి ఆర్థిక సహాయం అందించారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. పరామర్శించిన వారిలో బిఆర్ఎస్ నాయకులు బండారు స్వామి గౌడ్, కల్లెపు నరేష్, యాదగిరి, నవీన్, వడ్డె రాములు, వడ్డె నర్సింలు తదితరులు ఉన్నారు.

# పటాన్చెరు నియోజకవర్గంలో "గిఫ్ట్ ఏ స్మైల్" కార్యక్రమం నిర్వహణ

* **కేటీఆర్ జన్మదిన పురస్కరించుకొని కార్యక్రమం**

పటాన్ చెరు(రామచంద్రపురం), జులై 24, సమయం న్యూస్ : సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం రామచంద్రపురం డివిజన్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో, మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదినాన్ని పురస్కరించుకుని "గిఫ్ట్ ఏ స్మైల్" కార్యక్రమాన్ని పటాన్ చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భూమి ఆకాశం ఓర్ఫనేజ్ ట్రస్ట్ సహకారంతో




విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాల పంపిణీ చేశారు.10వ తరగతిలో ప్రతిభ కనబర్చిన ముగ్గురు విద్యార్థులకు నగదు బహుమతులుగా వరుసగా 4000, 3000, 2000 రూపాయలను పటాన్చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, భారతి నగర్ డివిజన్ కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి, రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ శ్రీ తొంట అంజయ్య అందజేశారు. పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు కుమార్ గౌడ్, జగన్నాథ్ రెడ్డి, బిఆర్ఎస్ సర్కిల్ ప్రెసిడెంట్ పరమేష్ యాదవ్,డివిజన్ ప్రెసిడెంట్ బూన్,సర్కిల్ యూత్ ప్రెసిడెంట్ నరసింహ,మహిళా ప్రెసిడెంట్ రాణి యాదవ్,మైనార్టీ సెక్రెటరీ గౌస్,అజీముద్దీన్, కుతుబుద్దీన్, అబ్బు,జాకీర్,నరేష్, మహేందర్ రెడ్డి,అప్పల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# డంప్ యార్డ్ పై చర్యలు తీసుకోండి

- **బిజెపి పట్టణ అధ్యక్షుడు కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి డిమాండ్**

పటాన్ చెరు(జిన్నారం),జూలై 24, సమయం న్యూస్ : సంగారెడ్డి జిల్లా బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని డంపింగ్ యార్డ్ పై చర్యలు తీసుకోవాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు కేసీఆర్ అన్నందుకు కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. గత కొన్నేళ్లుగా డంప్ యార్డ్ పై పిర్యాదులు చేసినా, అధికారులు స్పందించకపోవడంతో బుధవారం స్థానికులతో కలిసి చెత్త తరలించే వాహనాలను అడ్డుకున్నారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని గాంధీ నగర్ లో శ్మశాన వాటిక సమీపంలో ఉన్న డంప్ యార్డ్ కారణంగా దుర్వాసన వస్తుందని, ఎన్నో రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు



మున్సిపల్ అధికారులకు పిర్యాదులు చేసారు. అధికారులు బదిలీలు జరిగి కొత్త అధికారులు వస్తున్నారు తప్ప సమస్యలు పరిష్కారం కావడం లేదని స్థానికులు ఆరోపించారు. బుధవారం చెత్త తరలించే వాహనాలను అడ్డుకోవడంతో మున్సిపల్ కమిషనర్ కిషన్ అక్కడకు చేరుకుని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలపై స్థానికులతో పాటు బిజెపి పట్టణ అధ్యక్షుడు కేజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి సమస్యలపై కమీషనర్ కు వివరించారు. సమస్యలపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం స్థానికులతో కలిసి బొల్లారం మున్సిపల్ కార్యాలయానికి చేరుకుని మరోసారి సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించకపోతే మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేపడతామని ఆయన హెచ్చరించారు.

## జీహెచ్ఎంసీ అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**: మేయర్ గద్వాల విజయలక్ష్మి**

హైదరాబాద్, జులై 24, (సమయం న్యూస్): గ్రేటర్ హైదరాబాద్ నగరంలో నిరంతరాయంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జీహెచ్ఎంసీ అధికారులు అప్రమత్తంగా ఉండాలని మేయర్ గద్వాల విజయలక్ష్మి ఆదేశించారు. ఎడతెరిపిలేకుండా వర్షం కురుస్తున్న దృష్ట్యా గురువారం మేయర్ జోనల్ కమిషనర్‌లతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. వాతావరణ శాఖ హెచ్చరికల ప్రకారం, నగరంలో ఈ రోజు, రేపు వర్షాలు కురిసే అవకాశం ఉందని మేయర్ తెలిపారు. ఈ నేపథ్యంలో జోనల్ కమిషనర్‌లు, క్షేత్రస్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండి, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులకు తక్షణమే స్పందించాలని సూచించారు. హైడ్రాతో సమన్వయం చేసుకుంటూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వర్షం వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు



తలెత్తకుండా, నీటి నిలిచే ప్రాంతాల (వాటర్ లాగింగ్ పాయింట్స్)పై ప్రత్యేక దృష్టి సారించాలని మేయర్ గద్వాల విజయలక్ష్మి ఆదేశించారు. వర్షానికి సంబంధించిన ఫిర్యాదులు లేదా సహాయం కోసం ప్రజలు జీహెచ్ఎంసీ డీఆర్ఎఫ్‌ను 04029555500, 04021111111 లేదా హైడ్రా 9000113667 నంబర్లలో సంప్రదించాలన్నాయి. వర్షాల వల్ల ప్రజలకు అసౌకర్యం కలగకుండా జీహెచ్ఎంసీ అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుందని మేయర్ స్పష్టం చేశారు.

# భూభారతి దరఖాస్తులను నిర్దేశించిన కాల వ్యవధిలో పరిష్కరించాలి

* **హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**
* **భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి తో కలిసి ఆర్డీవోలు, తహసీల్దార్లతో కలెక్టర్ సమీక్షా సమావేశం**

హన్మకొండ జులై 24 (సమయం న్యూస్) : గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాలో భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి తో కలిసి హనుమకొండ, పరకాల ఆర్డీవోలు, తహసీల్దార్లతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా మండలాలకు సంబంధించి భూభారతి దరఖాస్తుల డేటా ఎంట్రీ, నోటీసుల తయారీ, జారీ సంబంధించిన వివరాలను తహసీల్దార్లు కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ భూభారతి దరఖాస్తులకు ఆన్లైన్ లో నోటీసులు తయారు చేసి అందించాలన్నారు. భూభారతి దరఖాస్తులు వంద శాతం డేటా ఎంట్రీ పూర్తికావాలన్నారు. గ్రామాల వారిగా వచ్చిన దరఖాస్తులకు సంబంధించి నోటీసులు జారీ చేసి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. డేటా ఎంట్రీ కి తగిన సిబ్బందిని కేటాయించాలని తహసీల్దార్లకు సూచించారు. రెవెన్యూ గ్రామాల వారిగా డేటా ఎంట్రీ చేయాలన్నారు. భూభారతి దరఖాస్తుల డేటా ఎంట్రీ, నోటీసుల తయారీ, నోటీసుల జారీ, తదితర అంశాలపై ఆర్డీవోలు, తహసీల్దార్లకు కలెక్టర్, అదనపు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కె. నారాయణ, అన్ని మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు.





## గుమ్మడిదల మండలం లోని ప్రభుత్వ పాఠశాలల సందర్శన

- **సంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు**

పటాన్ చెరు(గుమ్మడిదల), జూలై 24, సమయం న్యూస్ : సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు సందర్శించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గుమ్మడిదల మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బొంతపల్లి నందు జరుగుతున్న ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల సమావేశాన్ని పర్యవేక్షించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బొంతపల్లి ఉపాధ్యాయులతో సమావేశమై FRS, LIP మొదలగు వాటిపై చర్చించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దోమడుగు ను సందర్శించి,ఆ పాఠశాల విద్యార్థుల సామర్ధ్యాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల ఎంఈఓ పివి మూర్తి, పాఠశాలల ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గడువులోగా పరిశ్రమల స్థాపన అనుమతులు ఇవ్వండి

* **జిల్లా కలెక్టర్ విజయెందిరా బోయి..**

మహబూబ్ నగర్, జులై 24 (సమయం న్యూస్) : జిల్లాలోని పరిశ్రమల స్థాపనకు వివిధ శాఖల నుంచి అనుమతులను గడువులోగా మంజూ రు చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో పరిశ్రమల పై ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమలకు టి.జి. ఐ పాస్ కింద వివిధ శాఖల ద్వారా మంజూరు చేయాల్సిన అనుమతులను సమీక్షించి నిర్దేశిత గడువులోగా జారీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల ద్వారా చేయవలసిన పనులు మరియు మంజూరులను త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. టీ ప్రైడ్ పథకం కింద షెడ్యూల్ కులాలకు చెందిన వారికి 3 వాహనములు కేటాయించగా అందులో మహేంద్ర బొలెరో మాక్స్ పికప్ ట్రక్ 1, ట్రాక్టర్ అండ్ ట్రైలర్ 1, దోస్త్ వాహనం 1 ఇవ్వడం జరిగిందని. షెడ్యూల్ ట్రైబ్ కులాలకు చెందిన వారికి 2 వాహనములు కేటాయించగా అందులో మారుతి డిజైర్ 1, ట్రాక్టర్ అండ్ ట్రైలర్ 1 ఇవ్వడం జరిగిందని. మొత్తం 5 మందికి వాహన పెట్టుబడి సబ్సిడీ మంజూరు కు కమిటీ ఆమోదం తెలిపింది. ఈ సమవేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ పి.ప్రతాప్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి జనార్ధన్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# శ్రీ గురు పీఠంలో అమావాస్య సందర్భంగా అభిషేకం అష్టోత్తరం

* **భక్తులకు అన్నదానం నిర్వహించిన సోమన్న గారి చంద్రశేఖర్ గౌడ్, మీనా దంపతులు**

శివంపేట్ జులై 24 (సమయం న్యూస్) : శివంపేట మండల కేంద్రంలోని గూడూరు గ్రామంలోని గురు పీఠంలో శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయంలో మరియు శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో గురవారం అమావాస్య సందర్భంగా అభిషేకం అష్టోత్తరం అర్చన హారతి పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమానికి అశేషమైన భక్తులు విచ్చేసి గురు దీవెనలు ఆశీస్సులు పొందారు. గురు పీఠ మునకు వచ్చిన భక్తులకు ఉసిరికాపల్లి గ్రామానికి చెందిన సోమన్న గారి చంద్రశేఖర్ గౌడ్ మీన దంపతులు అన్నదానం ఏర్పాటు చేశారు. అన్నదానం ఏర్పాటుచేసిన శేఖర్ గౌడ్ మీనాలకు ట్రస్టు సభ్యులు రాజా రమణా గౌడ్,కల్లూరి హరికృష్ణ దంపతులకు సన్మానం చేశారు. పూజా కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజా రమణ గౌడ్, తాజా మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, స్థానిక మాజీ సర్పంచ్ స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్ గౌడ్, శివంపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడకంచి సుదర్శన్ గౌడ్, కొడకంచి శ్రీనివాస్ గౌడ్, పబ్బామహేష్ గుప్తా యువసేన సభ్యులు, మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






## వీరభద్ర స్వామి ఆలయంలో రుద్ర హోమం

పటాన్ చెరు(గుమ్మడిదల), జూలై 24, సమయం న్యూస్ : సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని వీరన్న గూడెం గ్రామంలో గల శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో అమావాస్య పర్వదినాన్ని పురస్కరించుకొని గురువారం రుద్ర హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి అమావాస్యకు ఆలయంలో స్వామి వారికి అభిషేక కార్యక్రమాలు, రుద్రాభిషేకం అమ్మ వారికి కుంకుమార్చనల తోపాటు, రుద్ర హోమం కూడా జరిపిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షణ అధికారి సోమయ్య, అర్చకులు, ఆలయ సిబ్బంది, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యాల సాధనకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలి

* **కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**

నిజామాబాద్, జూలై 24(సమయం న్యూస్).: ప్రభుత్వ కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేస్తూ, లక్ష్యాల సాధనకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో కలెక్టర్ గురువారం ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు, వన మహోత్సవం, భారీ వర్ష సూచనల నేపధ్యంలో చేపట్టాల్సిన ముందస్తు చర్యలు, సీజనల్ వ్యాధుల నియంత్రణ, ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంపు, టీబీ ముక్త్ భారత్ అభియాన్, డబుల్ బెడ్ రూం అంశాలపై మండల, నియోజక వర్గాల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. వన మహోత్సవంలో భాగంగా జిల్లాలో 51 లక్షల పైబడి మొక్కలు నాటాల్సి ఉన్నందున, లక్ష్య సాధనకు సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఆయా శాఖల వారీగా రెండు రోజులలో నిర్దేశిత లక్ష్యాలకు మించి మొక్కలు నాటించాలని ఆదేశించారు. అన్ని మండలాల్లో వన మహోత్సవం లక్ష్య సాధన జరగాలని అన్నారు. ఇంటి అవసరాల కోసం మొక్కలు తీసుకెళ్లిన వారు కూడా వారివారి ఇళ్ల ఆవరణలో 24 గంటల లోపు మొక్కలు నాటేలా పర్యవేక్షణ జరపాలన్నారు. కాగా, భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ చేసిన సూచనల దృష్ట్యా, అవసరమైన ప్రాంతాలలో ముందస్తుగానే అప్రమత్తతతో కూడిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇదివరకు అతివృష్టి సమయాలలో తీసుకున్న చర్యలను సమీక్షించుకుని, ప్రస్తుతం కూడా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు. వర్షాల వల్ల ఎక్కడైనా ఇబ్బందులు ఏర్పడితే కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ కు ప్రజలు సమాచారం అందించవచ్చని, 24/7 సిబ్బంది అందుబాటులో ఉండి సమాచారం స్వీకరిస్తారని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ళ లబ్దిదారులు ఇంటి నిర్మాణాలు చేపట్టేలా వారికి ఉచితంగా ఇసుక అందుబాటులో ఉండేలా చూడాలని, ఈ సందర్భంగా అక్రమాలకు తావులేకుండా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. లబ్దిదారులకు ఐకెపీ, మెప్మా ద్వారా రుణాలు మంజూరయ్యేలా చూడాలన్నారు. డబుల్ బెడ్ రూం ఇళ్లను అర్హులైన వారికి కేటాయించే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. కాగా, లాభదాయకమైన ఆయిల్ పామ్ పంటను జిల్లాలో అధిక విస్తీర్ణంలో రైతులు సాగు చేసేలా ప్రోత్సహించాలని సూచించారు. వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్ సాగు చేయడం వల్ల సమకూరే లాభాలు, ప్రభుత్వ సబ్సిడీ, గిట్టుబాటు ధర, దీర్ఘకాలిక లాభాలు, కోతుల బెడద లేకపోవడం వంటి అంశాలను రైతులకు సూచించాలని అన్నారు. జిల్లాలో 3500 ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ సాగు చేయాల్సి ఉండగా, 1242 ఎకరాలలో మాత్రమే ఈ పంట సాగుకు రైతులు ముందుకు వచ్చారని, మిగతా లక్ష్య సాధన కోసం అంకిత భావంతో కృషి చేయాలని సూచించారు. టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ, జిల్లాలో క్షయ వ్యాధి నిర్మూలనకు చిత్తశుద్ధితో కృషి చేయాలని అన్నారు. క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలను విరివిరిగా నిర్వహించాలని, పాజిటివ్ వచ్చిన వారు క్రమం తప్పకుండా చికిత్స చేయించుకునేలా పక్కాగా పర్యవేక్షణ జరపాలన్నారు. వారికి స్వచ్ఛంద సంస్థలు, దాతల సహకారంతో ఆరు నెలల పాటు పోషణ్ కిట్లు అందించేలా చొరవ చూపాలని కలెక్టర్ సూచించారు. వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధులను నియంత్రించేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్కడైనా విష జ్వరాలు వంటివి ప్రబలితే, పరిసర ప్రాంతాల వారికి కూడా రక్త పరీక్షలు నిర్వహించాలని, పారిశుధ్య పనులు, ఫాగింగ్ పక్కాగా జరిగేలా చూడాలన్నారు. ఇదిలా ఉండగా, అసంపూర్తిగా ఉన్న పాఠశాలల అదనపు తరగతి గదులు, అంగన్వాడీ భవనాలు, పీ. హెచ్.సీ, హెల్త్ సబ్ సెంటర్ల భవనాలు వంటి వాటిని త్వరితగతిన పూర్తి చేసి సంబంధిత శాఖలకు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని ఇంజినీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. సమీక్షా సమావేశంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




## భూభారతి దరఖాస్తులను ఆగస్టు 15 లోగా పరిష్కరించాలి..

మహబూబ్ నగర్ జూలై 24(సమయం న్యూస్) : భూ భారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల పై తహశీల్దార్లు దృష్టిసారించి ఆగస్టు 15 లోగా పరిష్కారం చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తహసీల్దార్లను ఆదేశించారు. గురు వారం జిల్లా కలెక్టర్ కార్యాలయ వి. సి . కాన్ఫరెన్స్ సమావేశపు హాలులో భూ భారతి రెవెన్యూ సదస్సుల దరఖాస్తులు పరిష్కారానికి తీసుకున్న చర్యలపై తహశిల్దార్ లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ లతో మండలాల వారీగా భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల వివరాలు, నోటీసులు జారీ వివరాలను అడిగి తెలుసుకున్నారు.భూ భారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులు ముందుగా ఆమోదం చేసినవి దరఖాస్తుల పరిష్కారానికి దరఖాస్తుదారులకు నోటీసులు జారీ చేయాలని,క్షేత్ర స్థాయి విచారణ త్వరగా పూర్తి చేసి పరిష్కారం చేయాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆగస్టు 15వ తేది వరకు భూ భారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన అన్ని దరఖాస్తులు పరిష్కరించాల్సి ఉన్నం zదున అంతకుముందే దరఖాస్తుల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. దరఖాస్తులు పరిష్కారం లో వేగం పెంచాలని ఆదేశించారు. ఈ సమావేశం లో రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏనుగు నర్సింహ రెడ్డి,ఆర్. డి. ఓ నవీన్, తహశీల్దార్ లో పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలలో బిజెపి పార్టీ అభ్యర్థులను గెలిపించాలి

* **మండల వర్క్ షాప్ కార్యక్రమంలో జిన్నారం మండల అధ్యక్షుడు కొత్త కాపు జగన్ రెడ్డి**

పటాన్ చెరు(జిన్నారం),జూలై 24, సమయం న్యూస్ : స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని జిన్నారం మండలం బిజెపి అధ్యక్షుడు కొత్త కాపు జగన్ రెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన జిన్నారంలో గురువారం మండల స్థాయి వర్క్ షాప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక ఎన్నికల గురించి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి రెడ్డి సూచన మేరకు జిన్నారం మండల అధ్యక్షుడు కొత్త కాపు జగన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కౌన్సిల్ మెంబర్ టి ఆగరెడ్డి, సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వంగేటి ప్రతాప్ రెడ్డి, సీనియర్ నాయకులు కురుపల్లి నర్సింగ్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా సమావేశ ముఖ్య ఉద్దేశాలు వివరిస్తూ దిశ నిర్దేశాలు చేస్తూ మండల స్థాయి పదాధికారులకు, శక్తి కేంద్ర ఇన్చార్జిలకు, భూ అధ్యక్షులకు, బూత్ కమిటీ సభ్యులకు బాధ్యతలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్థానిక ఎన్నికలలో బిజెపి పార్టీ నుండి పోటీ చేసిన ప్రతి నాయకుడిని గెలిపించాల్సిన బాధ్యత మనదేనని, పెద్ద ఎత్తున బిజెపి పార్టీకి స్థానాలు తీసుకురావాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్, మద్దూరి రాజు, రమణ సింగ్, మహేష్ యాదవ్, సిహెచ్ వెంకటేష్, దుబ్బ శ్రీనివాస్, కమ్మరి కృష్ణ, అగ్రహారం శంకర్,వెంకటేష్, శంకర్, వికాస్, భవాని సింగ్, అశోక్, రాజు, తదితరులు పాల్గొన్నారు.






## కాంగ్రెస్ ప్రభుత్వం గౌడలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

* **వైన్స్ లు, బార్ లల్లో 25 శాతం రిజర్వేషన్లు కల్పించాలి***
* **సొసైటీల కు 50 శాతం సబ్సిడీ తోఇవ్వాలి**
* **తెలంగాణ గౌడ, కల్లు గీత సంఘాల సమన్వయ కమిటీ డిమాండ్**

హైదరాబాద్, జులై 24 :(సమయం న్యూస్) : కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు వైన్స్ లు, బార్ లల్లో 25 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అలాగే రాష్ట్రంలో కల్లు గీత సొసైటీలకు వైన్స్ లను 50శాతం సబ్సిడీతో ఇవ్వాలని తెలంగాణ గౌడ, కల్లు గీత సంఘాల సమన్వయ కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో కమిటీ చైర్మన్ బాలగోని బాలరాజు గౌడ్, రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్నగౌడ్, వర్కింగ్ చైర్మ న్ యెలికట్టె విజయ్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ గడ్డమీది విజయ్ కుమార్ గౌడ్ లు మాట్లాడుతూ .. త్వరలోనే వైన్స్ లకు టెండర్లు ఆహ్వానిస్తారని తెలుస్తుందని, ఈ క్రమంలోనే ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ గౌడ్లకు వైన్స్, బార్లలో 25శాతం రిజర్వేషన్లు కేటాయిస్తామన్న హామీని నెరవేర్చాలని కోరారు. అలాగే గత బిఆర్ఎస్ ప్రభుత్వం గౌడ్లకు వైన్స్ లో 15శా తం రిజర్వేషన్ లు కేటాయించిందని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా 2025 26 కల్లు గీతగౌడ్స్ కు 10 శాతం వైన్స్ లను 50% సబ్సిడీతో ఇవ్వడం జరిగిందని తెలిపారు.

# తెలంగాణలో ఉన్నంత డేటా ఏ రాష్ట్రంలోనూ లేదు: రాహుల్ గాంధీ

దిల్లీ: తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నేతలు అంచనాలకు మించి రాణించారని ఆ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ అన్నారు. కులగణనపై దిల్లీలోని ఇందిరాభవన్‌లో ఇచ్చిన ప్రజెంటేషన్ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. కులగణన నిర్వహణ అంత తేలిక కాదని, అయినా తెలంగాణలో సీఎం రేవంత్‌రెడ్డి ఈ సర్వేను విజయవంతంగా చేపట్టారని ప్రశంసించారు. ‘‘ఆఫీస్ రూముల్లో కూర్చుని కులగణన చేస్తే మంచి ఫలితాలు రావు. తెలంగాణ కులగణనలో దాదాపు 56 ప్రశ్నలు అడిగారు. సరైన డేటా ఉంటే ఏదైనా చేయగలం. ఇప్పుడు ఆ రాష్ట్రం చేతిలో సరైన డేటా ఉంది. భారత్‌లో తెలంగాణకు ఉన్న స్థాయిలో డేటా మరే రాష్ట్రంలోనూ లేదు. దేశంలో కులగణన నిర్వహణకు ఇది మార్గదర్శిగా నిలుస్తుంది. అయితే కేంద్రంలోని భాజపా సర్కారు సరైన రీతిలో దీన్ని చేయదు. దేశ అసలైన వాస్తవ చిత్రాన్ని బహిర్గతం చేయడానికి ఆ పార్టీ ఇష్టపడదు.

*** వారి పిల్లలు ఏ భాషలో చదువుకుంటున్నారు?**

సమాజాన్ని వేగంగా అభివృద్ధి చేసే శక్తి ఒక్క విద్యకే ఉంది. ఇంగ్లిష్‌లో విద్య ఇప్పుడు దేశానికి



అత్యవసరం. హిందీ, ప్రాంతీయ భాషలు ముఖ్యం కాదని నేను చెప్పట్లేదు. ఇంగ్లిష్‌తోపాటు అవి కూడా ముఖ్యమే. కానీ, భాజపా నేతలు మాత్రం ఇంగ్లిష్‌ను తీసేయాలని అంటున్నారు. భాజపా నేతలను అడగండి.. వారి పిల్లలు ఏ భాషలో చదువుతున్నారో? దళిత, ఆదివాసీ పిల్లలు ఇంగ్లిష్‌లో ఎందుకు చదవకూడదు?’’అని రాహుల్ గాంధీ ప్రశ్నించారు.



## తెలంగాణలో రెండు రోజులు భారీ వర్షాలు

హైదరాబాద్: ఉత్తర బంగాళాఖాతం మధ్య ప్రాంతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా తెలంగాణలో ఇవాళ, రేపు భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ వెల్లడించింది. అన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని, అక్కడక్కడ ఉరుములు మెరుపులు, ఈదురు గాలులతో కూడిన భారీ వాన పడుతుందని పేర్కొంది. ఇవాళ (గురువారం) జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందంటూ.. ఆయా జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. శుక్రవారం ఆదిలాబాద్, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, వరంగల్, హనుమకొండ, జనగాం, మెదక్, కామారెడ్డి జిల్లాలకు భారీ వర్ష సూచన ఉందని, గంటకు 30 నుంచి 40కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంటూ.. ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

## ఫిన్‌టెక్, స్మార్ట్ మొబిలిటీ ఆవిష్కరణలకు ప్రపంచ కేంద్రంగా ఫ్యూచర్ సిటీ: మంత్రి శ్రీధర్‌బాబు

హైదరాబాద్: తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే ప్రభుత్వ సంకల్పమని, ఈ లక్ష్య సాధనలో పాలుపంచుకోవాలని యూఏఈ పారిశ్రామికవేత్తలను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు కోరారు. హెచ్ఐసీసీలో యూఏఈ, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహిస్తున్న ‘ఇన్వెస్టోపియా గ్లోబల్’ అంతర్జాతీయ పెట్టుబడుల సదస్సును ఆయన ప్రారంభించి ప్రసంగించారు. భౌగోళికంగా చిన్నదైనా.. ఆశయాలు, ఆచరణలో తెలంగాణ చాలా పెద్దదని అన్నారు. ‘‘2024 25లో జీఎస్‌డీపీలో 8.2 శాతం వృద్ధి నమోదైంది. ఇది జాతీయ సగటు కంటే ఎక్కువ. దేశ జీడీపీలో తెలంగాణ వాటా 5 శాతానికి పైగా ఉంది. రాష్ట్రంలో డ్రై పోర్ట్‌లు, మల్టీమోడల్ లాజిస్టిక్స్ పార్కులు, పారిశ్రామిక కారిడార్ల విస్తరణకు ప్రణాళికలు రూపొందించాం. నెట్ జీరో పారిశ్రామిక పార్కులు, ఈవీ జోన్లు, గ్రీన్ లాజిస్టిక్ హబ్‌లు, రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్), మెట్రో ఫేజ్ 2 వంటి ప్రాజెక్టులు పారిశ్రామికాభివృద్ధికి మరింత ప్రోత్సాహం ఇవ్వనున్నాయి. అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయబోతున్న ఫ్యూచర్ సిటీ.. ఫిన్‌టెక్, క్లైమేట్ టెక్, స్మార్ట్ మొబిలిటీ ఆవిష్కరణలకు ప్రపంచ కేంద్రంగా మారబోతోంది. డేటా సెంటర్లు, గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లు, ఏఐ ల్యాబ్‌లు, ఏరోస్పేస్ క్లస్టర్లలో వేగవంతమైన వృద్ధి నమోదవుతోంది. ఏడాదిన్నర వ్యవధిలో కొత్తగా 3.2 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించాం. 2024 25 ఆర్థిక సంవత్సరంలో యూఏఈకి తెలంగాణ ఎగుమతులు 2.5 రెట్లు పెరిగాయి. ఇందులో ఫార్మా, ఏరోస్పేస్, డిజిటల్ సేవలు, ఫుడ్ ప్రాసెసింగ్ కీలక పాత్ర పోషించాయి. ఇప్పటికే యూఏఈకి చెందిన లులు గ్రూప్, డీపీ వరల్డ్, నాఫ్కో వంటి కంపెనీలు ఇక్కడ పెట్టుబడులు



పెట్టాయి. మరింత మంది పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలి. యూఏఈ మాదిరిగానే తెలంగాణ కూడా సమయం, నమ్మకం, పరివర్తనకు విలువ ఇస్తుంది. ఇక్కడ ఏఐ, లైఫ్ సైన్సెస్, గ్రీన్ హైడ్రోజన్, లాజిస్టిక్స్, ఫుడ్ ప్రాసెసింగ్, ఆగ్రో ఎగుమతులు, ఏరోస్పేస్, డిఫెన్స్ తయారీ రంగాల్లో మంచి అవకాశాలు ఉన్నాయి’’ అని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు.

## ప్రజల ఒత్తిడితోనే కులగణనకు మోదీ ప్రభుత్వం అంగీకారం: ఖర్గే

హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం 2.0 ఉద్యమాన్ని ప్రారంభించిందని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. ఈ మేరకు ఆయన ‘ఎక్స్’లో పోస్టు చేశారు. బలహీన వర్గాల కోసమే ఈ న్యాయ పోరాటమన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ నిరంతరం పోరాటం చేస్తుందని చెప్పారు. దశాబ్దాలుగా అణచివేతకు గురైన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ వర్గాల ప్రజల గొంతుకగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని పేర్కొన్నారు. దేశ జనాభాలో మెజారిటీగా ఉన్నా.. కార్పొరేట్ బోర్డులు, న్యాయవ్యవస్థ, బ్యూరోక్రసీ, ఉన్నత విద్యా



సంస్థల్లో వివక్ష కొనసాగుతోందన్నారు. కేంద్ర విశ్వవిద్యాలయాల్లోనూ అన్యాయం జరుగుతోందన్నారు. ‘‘దేశవ్యాప్తంగా జాతీయ కుల గణాంకాల సమీక్ష జరపాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. ప్రజల ఒత్తిడితోనే కులగణనకు మోదీ ప్రభుత్వం అంగీకారం తెలిపింది. కానీ, 50 శాతం రిజర్వేషన్ పరిమితిని తొలగించలేదు. తెలంగాణలో శాస్త్రీయంగా నిర్వహించిన సామాజిక, ఆర్థిక సర్వే దేశానికి ఆదర్శం కావాలి. బీసీ బిల్లు ప్రస్తుతం రాష్ట్రపతి ఆమోదం పొందాల్సి ఉంది. ఈ చరిత్రాత్మక ప్రయత్నంలో కృషి చేసిన విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి నేతృత్వంలోని బృందానికి కృతజ్ఞతలు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, తెలంగాణ సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రిమండలి, ఎంపీలకు ప్రత్యేక అభినందనలు’’ అని మల్లికార్జున ఖర్గే తెలిపారు.

## మీలా ట్యాపింగ్ చేయాల్సిన అవసరం మా సీఎంకు లేదు: ఆది శ్రీనివాస్

హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ చేస్తున్నట్లు భారత రాష్ట్ర సమితి నేతలు ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని.. ఆ అవసరం తమ నాయకుడు, సీఎం రేవంత్‌రెడ్డికి లేదని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. రేవంత్ సమర్థుడని చెప్పారు. గాంధీ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆది శ్రీనివాస్ మాట్లాడారు. ‘‘ప్రజాస్వామ్యం ఉన్న పార్టీ మాది. కాంగ్రెస్ ప్రభుత్వం అంటే ప్రజా ప్రభుత్వం. మా మంచి పాలనను ఓర్వలేక విష ప్రచారం చేస్తున్నారు. ప్రతిపక్ష పాత్ర కూడా కేసీఆర్ సరిగా నిర్వహించలేకపోతున్నారు. ఇప్పటికే భారాసకు ప్రజలు బుద్ధి చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ఇదే జరుగుతుంది. ఫామ్‌హౌస్‌కే పరిమితమవుతూ విమర్శించడం సరికాదు.



మీలా ట్యాపింగ్‌తో రాజకీయాలు చేయాల్సిన అవసరం మా ముఖ్యమంత్రికి లేదు. మాకు మా నాయకుల మీద నమ్మకం, విశ్వాసం ఉంది. గత ప్రభుత్వంలో భార్యాభర్తలు, సినీతారలు, జడ్జిలు మాట్లాడిన కాల్స్ ట్యాప్ చేశారు.’’ అని ఆది శ్రీనివాస్ అన్నారు.

## మీ భవిష్యత్తు మా బాధ్యత : మంత్రి శ్రీధర్ బాబు

విద్యార్థుల భవిష్యత్తు ప్రభుత్వ (మా) బాధ్యత అనే తలంపుతో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు రాష్ట్ర సమాచార సాంకేతిక, పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తెలిపారు. పరిగి మున్సిపాలిటీ పరిధిలోని తుంకులగడ్డ ప్రాంతంలో 200 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు రాష్ట్ర సమాచార సాంకేతిక, పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ , స్థానిక ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి లతో కలసి శంఖుస్థాపన చేశారు. అనంతరం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించే దృఢ సంకల్పంతో ఉందన్నారు. భావితరాలకు బంగారు భవిష్యత్తు కల్పించాలని ఉద్దేశంతో కోట్లాది నిధులను కేటాయించి కులాలకు అతీతంగా విద్యను అభ్యసించేందుకు వీలుగా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణాలను చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. కుల వర్గాలతో సంబంధం లేకుండా ఒకే నీడ కింద అందరూ చదువుకోవాలని ఒక మంచి సంకల్పంతో ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాలలో మెరుగైన సౌకర్యాల కల్పనతోపాటు జనరల్,



స్పోర్ట్స్ ఆడిటోరియంలను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. ప్రతి కుటుంబంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకోవాలని సంకల్పాన్ని కల్పించేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో పని చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. పరిగి నియోజకవర్గ ప్రాంతానికి సాగునీరు అందించే దిశగా సింహ భాగంగా పనిచేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. సాగునీటి వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు సర్వే నిమిత్తం ప్రభుత్వ ఉత్తర్వులు ఇప్పిస్తానని మంత్రి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సోదరులకు రైతు భరోసా కింద 9 రోజుల్లో 9,000 కోట్ల రూపాయలను అందించడం జరిగిందని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రభుత్వం రైతు పక్షాన ఉంటుందని, రైతులు నిశ్చితంగా ఉండాలని మంత్రి తెలిపారు. అనంతరం పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల దశా దిశను మార్చే దిశగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. కుల మతాలకు సంబంధం లేకుండా అందరికీ ఒకే మేధస్సు ఉంటుందని ఆయన అన్నారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలను ఎదగడానికి ప్రభుత్వం సహకరిస్తుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పరిగి నియోజకవర్గానికి తాగునీటి ప్రాజెక్టుకు తోడ్పాటు అందించాలని ఆయన మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, డిఇఓ రేణుకాదేవి, ఆర్డీవో వాసు చంద్ర, డిటిడిఓ కమలాకర్ రెడ్డి, డిబిసిడిఓ ఉపేందర్, డిఎండబ్ల్యూఓ రాజేశ్వరి, ఈడబ్లూఐడిసి చీఫ్ ఎగ్జిక్యూటివ్ శైలెందర్ రాజ్, తహసిల్దార్ వెంకటేశ్వరి, మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ పరుశురాం రెడ్డి, అధికారులు , ఆలయ కమిటీ చైర్మన్ సిద్ధాంతి పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

## నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టుకు హాజరైన మంత్రి సీతక్క

హైదరాబాద్: మంత్రి సీతక్క నాంపల్లిలోని ప్రజాప్రతినిధుల కోర్టుకు హాజరయ్యారు. కొవిడ్‌ను ఆరోగ్యశ్రీలో చేర్చాలంటూ 2021లో ఇందిరా పార్క్ వద్ద సీతక్క దీక్ష చేపట్టారు. దీంతో అప్పటి ప్రభుత్వం సీతక్కతో పాటు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌పైనా కేసు నమోదు చేసింది. ఈ కేసు విచారణలో భాగంగా ఆమె ప్రజాప్రతినిధుల కోర్టుకు హాజరయ్యారు. తదుపరి విచారణను న్యాయస్థానం ఆగస్టు 13కి వాయిదా వేసింది.





## మరోసారి సచివాలయంలో ఊడిన పెచ్చులు

తెలంగాణ సచివాలయంలో మరోసారి పెచ్చులు విరిగిపడ్డ ఘటన చోటుచేసుకుంది. దీనితో సచివాలయ సిబ్బంది భయాందోళనకు గురయ్యారు. భారీ వర్షాల కారణంగా గ్రౌండ్ ఫ్లోర్ లోని రూం నంబర్ 28 వద్ద ఇది జరిగింది. ఈ ఘటన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాన్వాయ్ వచ్చే మార్గంలో సంభవించినట్లు తెలుస్తోంది. ఈ ఘటన సచివాలయ నిర్మాణ నాణ్యత, భద్రతా ప్రమాణాలపై మరోసారి ప్రశ్నలను లేవనెత్తింది. అయితే గతంలో కూడా రెండుసార్లు ఇలా పెచ్చులు ఊడగా... నిర్మాణ సంస్థ చర్యలు చేపట్టింది. కాగా నేడు జరిగిన సంఘటనలో ఎలాంటి ప్రాణనష్టం గాని, ఎవరకైనా గాయాలు సంభవించినట్లు సమాచారం లేదు.

## బండి సంజయ్ పై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ



కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ పై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ అయింది. హైదరాబాద్ లోని నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్ట్ ఈ వారెంట్ జారీ చేసింది. అయితే హుజురాబాద్ ఎన్నికల ప్రచార ఉల్లంఘన కేసులో కోర్టు ముందు హాజరవమని ఎన్నిసార్లు నోటీసులు పంపినా బండి సంజయ్ హాజరు కాకపోవడంతో, కోర్ట్ నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. ప్రస్తుతం పార్లమెంటు సమావేశాలు నడుస్తున్నాయి కాబట్టి, మరింత సమయం కోరుతూ కేంద్రమంత్రి బండి సంజయ్ తరపున న్యాయవాది రేపు కోర్టులో రీకాల్ పిటిషన్ దాఖలు చెయ్యనున్నారు. అలాగే ఈనెల 30న కోర్టు ముందు హాజరయ్యేందుకు కూడా అనుమతి కోరనున్నారు.

# బెంగళూరు తొక్కిసలాట: ఆర్సీబీపై చర్యలకు రంగం సిద్ధం..!



బెంగళూరు తొక్కిసలాట ఘటనపై చర్యలకు కర్ణాటక సర్కారు సిద్ధమవుతోంది. తాజాగా జస్టిస్ జాన్ మైఖేల్ డి'కున్హా కమిషన్ ఇచ్చిన నివేదికను మంత్రి వర్గం ఆమోదించింది. దీంతో ఆర్సీబీ (రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు), ది కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్, ఈవెంట్ మేనేజ్‌మెంట్ కంపెనీ డీఎన్ఏ ఎంటర్‌టైన్మెంట్, బెంగళూరు పోలీసులు అధికారులపై చర్యలు తీసుకొనేందుకు రంగం సిద్ధం చేసినట్లైంది. జూన్ 4వ తేదీన మధ్యాహ్నం స్టేడియం చుట్టూ దాదాపు 14 కి.మీ. దూరం వరకు ప్రజలు గుమిగూడారు. 3.25 సమయంలో మైదానం వద్ద పెద్దసంఖ్యలో ఉన్న అభిమానులు అదుపు తప్పారు. ఫలితంగా తొక్కిసలాట చోటు చేసుకొని 11 మంది మృతి చెందగా.. 50 మంది గాయపడ్డారు. 1,2, 21 గేట్ నంబర్ల వద్ద ప్రజలు బలవంతంగా లోపలికి ప్రవేశించేందుకు ప్రయత్నించగా.. పోలీసులు వారిని అడ్డుకొని ఉద్రిక్తతలను తగ్గించారు. ఈ మొత్తం ఘటనపై ఏర్పాటు అయిన న్యాయ కమిషన్ ఇటీవలే ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. ఈ ఘటనకు కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థ డీఎన్ఏ ఎంటర్‌టైన్‌మెంట్, బెంగళూరు పోలీసులదే బాధ్యత అని జ్యుడీషియల్ కమిషన్ ఇచ్చిన నివేదిక పేర్కొంది. విచారణలో భాగంగా ఘటనతో సంబంధం ఉన్న ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించింది. ప్రత్యక్ష సాక్షులు, క్రికెట్ సంఘం, పోలీస్ అధికారుల వాంగ్మూలాలు రికార్డు చేసింది. ఆ ఆర్సీబీ విజయోత్సవాల్లో తీవ్ర భద్రతా వైఫల్యాన్ని గుర్తించింది. స్టేడియం లోపల కేవలం 79 మంది పోలీసులు మాత్రమే ఉన్నారని, ఇక బయట ఎవరూ లేరని పేర్కొంది. ఘటనా స్థలం వద్ద అంబులెన్స్‌ల జాడ లేదని పేర్కొంది. అలాగే పోలీసు యంత్రాంగ వైఫల్యం స్పష్టంగా ఉందని నివేదికలో కమిషన్ వెల్లడించింది. ఘటన జరిగిన తర్వాత జాయింట్ కమిషనర్ సాయంత్రం నాలుగు గంటలకు వచ్చారని, 5.30గంటల తర్వాతే పోలీస్ కమిషనర్‌కు ఈ విషయంపై సమాచారం ఇచ్చారని తెలిపింది.



### ఫైనల్‌లోకి కోనేరు హంపి..

## దివ్య దేశ్‌ముఖ్‌తో అమీతుమీ

బాటుమి (జార్జియా): ఫిడే మహిళల చెస్ ప్రపంచకప్‌లో గ్రాండ్‌మాస్టర్ కోనేరు హంపి తన సూపర్ ఫామ్‌ను కొనసాగిస్తూ.. ఫైనల్‌కు దూసుకెళ్లింది. సెమీఫైనల్ టైబ్రేక్‌లో చైనాకు చెందిన లీ టింగ్‌జీపై 53 పాయింట్ల తేడాతో విజయం సాధించింది. ఫైనల్‌లో భారత్‌కే చెందిన దివ్య దేశ్‌ముఖ్ తో పోటీపడనుంది. ఇదిలా ఉండగా.. తాజా విజయంతో 2026లో నిర్వహించనున్న మహిళా క్యాండిడేట్స్ చెస్ టోర్నమెంట్‌కు హంపి అర్హత సాధించింది.

## బాయ్‌కాట్' అన్నారు.. నా సినిమా మిమ్మల్ని అంత భయపెట్టిందా?: పవన్



హైదరాబాద్: తన కెరీర్‌లో సినిమా సక్సెస్ మీట్‌కు హాజరవడం తొలిసారి అని ప్రముఖ నటుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. తన కొత్త సినిమా 'హరిహర వీరమల్లు'ను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ''క్యాబినెట్ మీటింగ్ వల్ల ఈ ఈవెంట్‌కు రావడం ఆలస్యమైంది. క్షమించండి. నాకు సినిమా ప్రమోషన్స్ అలవాటు లేదు. తొలిసారి సక్సెస్ మీట్‌కు హాజరయ్యా. ఈ రోజు ఉదయం మంత్రివర్గ సమావేశంలో పంచాయతీరాజ్ శాఖపై మాట్లాడా. పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగా ఉన్న నేను పంచాయితీలు చేసి సినిమా రిలీజ్ చేయాల్సి వచ్చింది. జీవితకాలంలో ఏదీ తేలిగ్గా దొరకలేదు. నా జీవితం వడ్డించిన విస్తరి కాదు. 'డిప్యూటీ సీఎంని కదా సినిమా సులువుగా విడుదలవుతుంది' అని అనుకున్నా. కానీ, వారం నుంచి నిద్రపోలేదు. గత రెండు రోజుల్లో నేను మాట్లాడిన విషయాలు నా 29ఏళ్ల సినీ జీవితంలో 10 శాతం కూడా మాట్లాడలేదు'' అని అన్నారు.

**మన రాజులను చిన్నచూపు చూశారు**

''నన్ను నేను హీరోగా ఎప్పుడు ఊహించుకోలేదు. విధి నన్ను హీరోని, రాజకీయ నాయకుడిని చేసింది. ఈ సినిమా విజయం ఏ స్థాయి అనేది నిజంగా నాకు తెలియదు. పీరియాడిక్ చిత్రాలపై నాకెప్పుడూ సందేహం ఉండేది. వాటిలో వీఎఫ్ఎక్స్ కన్నా ఎమోషన్స్ ఎలా ఉన్నాయనేది చూడాలి. కృష్ణదేవరాయ, రుద్రమదేవి గ్రేట్ అని ఎందుకు చెప్పడం లేదు. మొఘల్ సామ్రాజ్యం చరిత్ర తిప్పికొడితే 200 ఏళ్లు లేదు. చరిత్ర రాసినవాళ్లు మన రాజులపై చిన్నచూపు చూశారు. ఔరంగజేబు మరణించి చాలా రోజులైంది. అతడి గురించి మాట్లాడితే మనవాళ్లు సెన్సిటివ్ అయిపోతారు. ఔరంగజేబు చేసిన దారుణాలను దాచిపెట్టారు''

# సినిమా

## వర్ణ వివక్ష



యష్‌రాజ్ ఫిల్మ్స్ నిర్మించిన రొమాంటిక్ కామెడీ మూవీ శుద్ధ్ దేశీ రొమాన్స్‌తో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది వాణీ కపూర్. ఆ సంస్థ నిర్మించిన రొమాంటిక్ కామెడీ సినిమాలు ఆహా కళ్యాణం, బేఫిక్రేలలో నటించి విమర్శలు ఎదుర్కొంది. దీంతో మూడేళ్ల పాటు విరామం తీసుకుంది. ఆ తర్వాత యాక్షన్ థ్రిల్లర్ వార్, క్రైమ్ థ్రిల్లర్ రైడ్ 2 మూవీస్‌లలో చిన్న పాత్రలలో నటించి కమర్షియల్‌గా సక్సెస్ సాధించింది. ఈ భామ యష్ రాజ్ ఫిల్మ్స్ ఆస్థాన హీరోయిన్‌గా పాపులర్ అయింది. ఈమెకు ఆదిత్య చోప్రా మార్గదర్శకుడిగా నిలిచాడు. తమ బ్యానర్ సినిమాల్లో అవకాశం కల్పించాడు. అయినప్పటికీ ఈ భామ నటిగా నిరూపించుకునే గొప్ప అవకాశాలు రాలేదు. కేవలం కమర్షియల్ సినిమాల్లో గ్లామరస్ పాత్రల్లో మాత్రమే నటించింది. ఇదిలా ఉంటే.. తాను వర్ణ వివక్ష ఎదుర్కొన్నట్లు తాజాగా ఓ ఇంటర్వ్యూలో చెప్పిందీ భామ. తన శరీరం అంతగా తెల్లగా లేదని విమర్శలొచ్చాయని పేర్కొంది. కలర్ లేదని, బక్కగా కనిపిస్తోందని కొందరు విమర్శించారట. సన్నగా, పొడవుగా ఉండటం కూడా తనకు సమస్యలు తెచ్చి పెట్టినట్లు చెప్పింది. ప్రస్తుతం ఆమె నటించిన మండలా మర్డర్స్ ఓటీటీలో రిలీజ్‌కు సిద్దమైంది. అందులో వాణీ కపూర్ గన్ చేత పట్టి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్‌లా కనిపిస్తోంది.

## గర్ల్‌ఫ్రెండ్‌తో పోటీ!



స్వీటీ అనుష్క ప్రధాన పాత్రలో తెరకెక్కిన ఘాటీ మూవీని పలు వాయిదాల తర్వాత సెప్టెంబర్ 6న విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ నెలలో రిలీజ్ కావాల్సిన ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో జాప్యం కారణంగా మరోసారి పోస్ట్ పోన్ కాక తప్పలేదు. ఆగస్టు చివరి నాటికి అన్ని పనులు పూర్తయితే సెప్టెంబర్ 6న రిలీజ్ చేయొచ్చని ఎక్కువ టైమ్ తీసుకున్నారు. వచ్చే నెల నుంచే ప్రమోషన్లు చేయాలని భావిస్తున్నారు. ఇక ప్రీ రిలీజ్‌కు కూడా భారీ ఎత్తున ప్లాన్ చేస్తున్నారు. ఇలా అన్ని వైపుల నుంచి ఒక పాజిటివ్ బజ్ తీసుకొస్తున్నారు. కానీ ఈ మూవీకి ది గర్ల్ ఫ్రెండ్ పోటీ వస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఘాటీ రిలీజ్‌కు సరిగ్గా ఒక్కరోజు ముందే గర్ల్ ఫ్రెండ్ మూవీ విడుదల అన్న వార్త ఇప్పుడు సంచలనంగా మారుతోంది. రష్మిక మందన్నా ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న ది గర్ల్ ఫ్రెండ్‌పై భారీ అంచనాలున్నాయి. ఇప్పటికే రిలీజ్ అయిన ప్రచార చిత్రాలు పీక్స్‌కు చేరాయి. అంతే కాదు రష్మికకు పాన్ ఇండియా క్రేజ్ ఉంది. అన్ని భాషల్లో అమ్మడికి అభిమానులున్నారు. ఈ నేపథ్యంలో ది గర్ల్ ఫ్రెండ్ మూవీ రిలీజ్ అయితే గనక ఘాటీకి గట్టి పోటీ తప్పదనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. అయితే ఈ రెండు సినిమాల రిలీజ్‌లకు సంబంధించి ప్రకటన అధికారికంగా వెల్లడి కావాల్సి ఉంది.



## రాజీవ్ కనకాలకు పోలీసుల నోటీసులు



టాలీవుడ్ నటుడు రాజీవ్ కనకాలకు హయత్ నగర్ పోలీసులు నోటీసులు పంపించారు. ఓ ఫ్లాట్ విషయమై విచారణకు రావాలని సూచిస్తూ ఈ నోటీసులు జారీ అయ్యాయి. హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్ద అంబర్‌పేట మున్సిపాలిటీ పసుమాముల రెవెన్యూ పరిధిలోని సర్వేనంబర్ 421 వెంచర్‌లో రాజీవ్ కనకాలకు ఓ ఫ్లాటు ఉంది. ఆ ఫ్లాట్‌ను రాజీవ్.. సినీ నిర్మాత విజయ్ చౌదరికి అమ్మేశారు. దాన్ని రిజిస్ట్రేషన్ కూడా చేయించారు. ఈ ఫ్లాటును విజయ్ చౌదరి ఎల్బీనగర్‌కు చెందిన శ్రవణ్ రెడ్డి అనే వ్యక్తికి రూ.70 లక్షలకు అమ్మేశారు. అయితే ఏడాది క్రితం శ్రవణ్ తన ఫ్లాటును చూసుకునేందుకు వెళ్లగా.. సదరు నెంబర్ ఫ్లాటు లేకుండా మొత్తం ఆనవాళ్లు చెరిపేశారు. దీనిపై విజయ్ చౌదరిని సంప్రదించగా ఫ్లాట్ ఇవ్వబోనని.. దీనిపై వివాదం నడుస్తోందని, ఏదైనా ఉంటే కూర్చోని మాట్లాడుకుందామంటూ సమాధానం దాటవేశారు. ఏడాది నుంచి ఫ్లాట్ ఇవ్వనని, మీ అంతు చూస్తానంటూ బెదిరిస్తున్నాడని బాధితుడు శ్రవణ్ హయత్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలోనే పోలీసులు ఆయనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విచారణలో భాగంగా ఫ్లాటు విక్రయదారు, సినీ నటుడు రాజీవ్ కనకాలకు నోటీసులు పంపించారు.



అనన్య నాగల్ల తన ఇన్‌స్టాగ్రామ్‌లో ప్రకాశవంతమైన ఎరుపు హాఫ్ చీర ధరించిన కొన్ని కొత్త ఫోటోలను షేర్ చేసింది. ఆమె వాటికి "లిట్. లిటరల్లీ " అని క్యాప్షన్ ఇచ్చింది - మరియు అవును, ఆమె నిజంగా ఆ దుస్తులలో ప్రకాశవంతంగా కనిపిస్తుంది. ఆమె స్లీవ్‌లెస్ ఎరుపు బ్లౌజ్, మ్యాచింగ్ నెట్ దుపట్టా, వెండి గాజులు మరియు చెవిపోగులు ధరించింది. ఆమె బోల్డ్ ఎరుపు లిప్‌స్టిక్ మరియు ఎరుపు నెయిల్ పాలిష్ కూడా మరింత ఆకర్షణను జోడించాయి. ఈ చిత్రాలను ఫోటోగ్రాఫర్ సాయి చరణ్ తేజా రెడ్డి క్లిక్ చేశారు.

Printed, Published by Mohammed Murthuza. Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. 98660 19778, 89789 60131.